వార్తా ప్రభ
హైదరాబాద్

## ఆర్యవైశ్య సంఘం 2025 నూతన సంవత్సర క్యాలెండర్ ఆవిష్కరణ



**శేరిలింగంపల్లి,డిసెంబర్ 26 (వార్తాప్రభ):**ఆర్య వైశ్య సంఘం మాదాపూర్ వారి నూతన ఆంగ్ల సంవత్సరం -2025 క్యాలెండర్ ను సీనియర్ నాయకులు ఎర్రగుడ్ల శ్రీనివాస్ యాదవ్ తో కలిసి ఆవిష్కరించిన పీఏసీ చైర్మన్ అరెకపూడి గాంధీ. ఈ కార్యక్రమంలో ఆర్య వైశ్య సంఘం మాదాపూర్ అధ్యక్షులు కె బాలరాజు, మరియు ప్రధాన కార్యదర్శి కొండూరు మురళి,కోశాధికారి దొడ్ల సుధాకర్,మరియు వ్యవస్థాపకులు మరియు ట్రస్ట్ సభ్యులు కొత్త అశోక్ కుమార్, గోలి రాజు,బాదం భాస్కర్, బాదం శర్వా లింగం,సిద్దిలింగం,రాజేందర్, శివ రామ కృష్ణ,వై స్ మూర్తి, దర్శి శ్రీనివాస్,సాయి బాబా చిన్న పరమేశ్,నరేష్,తల్లెం నాగరాజు,మారం నరేష్, అరవింద్ కుమార్,రామారావు మధు సుధన్ మరియు సంఘం సభ్యులు తదితరులు పాల్గొనడం జరిగినది.

## ఆర్ ఎల్ నగర్ లో వారాహి హెయిర్ మరియు బ్యూటీ సెలూన్ ప్రారంభించిన కుషాయిగూడ ఏసిపి మహేష్

**కీసర, నాగారం, డిసెంబర్,26:(వార్తా ప్రభ)**నాగారం మున్సిపాలిటీ పరిధిలోని ఆర్ ఎల్ నగర్ లో కుషాయిగూడ ఏసీపి టీ.మహేష్, వారాహి హెయిర్




మరియు బ్యూటీ సెలూన్ ప్రారంభించారు. ఈ కార్యక్రమం లో నాయి బ్రాహ్మణ సేవా సంఘం తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు రాచమల్ల బాలకృష్ణ, సీఐ ఏ. వెంకటయ్య, నాగారం మున్సిపాలిటీ చైర్మన్ కౌకుట్ల చంద్ర రెడ్డి, వైస్ ఛైర్మన్ బండారి మల్లేష్ యాదవ్, బిజెపి పార్టీ నాయకులు కౌకుట్ల రాహుల్ రెడ్డి, బిజెపి నాయకులు వేంపెల్ల నరేందర్ రెడ్డి, సాయి ధరణి నగర్ కాలనీ జనరల్ సెక్రటరీ ములుగురు శ్రీనివాస్ గౌడ్, కీసర ఎస్సైలు సిహెచ్ హరిప్రసాద్, బి నాగరాజు, నాగరం మున్సిపాలిటీ ఒకటవ వార్డు కౌన్సిలర్ సిహెచ్ సరిత రమేష్, టి. త్యాగరాజు నాయి బ్రాహ్మణి సేవా సంఘం గ్రేటర్ హైద్రాబాద్ ఉపాధ్యక్షులు టీ. మనోహర్, ఏ. శ్రీనివాస్, ఎండి. కాజా పాషా, యు. సోమయ్య, నాగారం మున్సిపాలిటీ 20వ వార్డు కౌన్సిలర్ సురేష్, వారాహి హేర్ మరియు బ్యూటీ సెలూన్ యజమాని రాచమల్ల చంద్రశేఖర్ ఈ కార్యక్రమంలో పాల్గొని ప్రారంభించడం జరిగింది. కార్పొరేట్ సెలూన్ కు దీటుగా ప్రారంభించడం జరిగింది. మరియు అందరికీ అందుబాటులో ఉండే విధంగా తక్కువ ధరకే మేము అందుబాటులో ఉన్న అన్ని సేవలు అందిస్తున్నామని తెలిపారు.

## ట్రాఫిక్ డిసిపి గా సాయి మనోహర్



**శేరిలింగంపల్లి,డిసెంబర్ 27 (వార్తాప్రభ):**మాదాపూర్ ట్రాఫిక్ డీసీపీగా నియమితులైన సాయి మనోహర్ గురువారం బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా మనోహర్ మాట్లాడుతూ.. సైబరాబాద్ కమిషనరేట్ పరిధిలో ట్రాఫిక్ సమస్యలు పరిష్కరించడమే లక్ష్యంగా పని చేస్తానన్నారు. రోడ్డు ప్రమాదాల నివారణకు కృషి చేస్తానన్నారు. డీసీపీగా బాధ్యతలు స్వీకరించిన మనోహర్ కు పోలీస్ అధికారులు,సిబ్బంది శుభాకాంక్షలు తెలిపారు. సాయి మనోహర్ విషయానికి వస్తే.. 1996లో ఎస్ఐగా ఆయన పోలీస్ శాఖలోకి ప్రవేశించారు. అనంతరం 2008లో సీఐగా పదోన్నతి పొందారు. ఆ తర్వాత 2013లో డీఎస్పీగా ఆయనకు మరో ప్రమోషన్ లభించింది. మనోహర్ సేవలను గుర్తించిన ప్రభుత్వం 2022లో అడిషనల్ డిప్యూటీ కమిషనర్ గా నియమించింది. తాజాగా ఈ నెల 16న డీసీపీగా పదోన్నతి కల్పించింది. సాయి మనోహర్ నక్సల్స్ ప్రభావిత ప్రాంతమైన భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో ఆఫీసర్ ఆన్ స్పెషల్ డ్యూటీ (ఓ.ఎస్.డి)గా సైతం పని చేశారు.

## వరి ధాన్యం కొనుగోలు ప్రక్రియను మరింత వేగవంతం చేయాలి

**మంచిర్యాల (డిసెంబర్ 26) (వార్తా ప్రభ):**రైతుల సంక్షేమం కోసం ప్రభుత్వం జిల్లాలో కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేసి రైతుల వద్దనుండి వరి ధాన్యం కొనుగోలు చేస్తుందని, ఈ క్రమంలో ప్రక్రియను వేగవంతం చేయాలని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు. గురువారం జిల్లాలోని లక్షెట్టిపేట మండలం మోదెల, జెండా వెంకటాపూర్, చందారం, బలరావుపల్లి గ్రామాలలో ఏర్పాటు చేసిన వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను లక్షెట్టిపేట మండల తహసీల్దార్ దిలీప్ కుమార్ తో కలిసి సందర్శించి నిర్వాహకులకు పలు సూచనలు చేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో 326 కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేసి రైతుల వద్ద నుండి వరి ధాన్యం కొనుగోలు చేయడం జరుగుతుందని తెలిపారు. ప్రభుత్వం ఏ గ్రేడ్ రకానికి 2 వేల 320 రూపాయలు, సాధారణ రకానికి 2 వేల 300 రూపాయలను మద్దతు ధరగా నిర్ణయించడం జరిగిందని, సన్న రకం ధాన్యానికి మద్దతు ధరతో పాటు క్వింటాలుకు 500 రూపాయలు బోనస్ అదనంగా చెల్లించడం జరుగుతుందని తెలిపారు. సన్న రకం, దొడ్డు రకం ధాన్యాలను వేరువేరుగా కొనుగోలు చేయడం జరుగుతుందని, కొనుగోలు చేసిన ధాన్యాన్ని జిల్లాలో టాగింగ్ చేయబడిన రైస్ మిల్లులకు తరలించడం జరుగుతుందని తెలిపారు. కొనుగోలు కేంద్రాలలో రైతులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా త్రాగునీరు, నీడ ఇతర సదుపాయాలు కల్పించడంతోపాటు గన్ని సంచులు, టార్పాలిన్ కవర్లను అందుబాటులో ఉంచడం జరిగిందని తెలిపారు. రైతులు కొనుగోలు కేంద్రాలకు ధాన్యాన్ని తరలించే సమయంలో తేమశాతం, తాలు, మట్టి గడ్డలు లేకుండా నిబంధనల ప్రకారం నాణ్యమైన ధాన్యాన్ని తీసుకురావాలని తెలిపారు. ధాన్యం విక్రయించిన రైతులకు తప్పనిసరిగా రసీదు జారీ చేయాలని, ధాన్యం, రైతుల వివరాలను ట్యాబ్ లలో నమోదు చేసి త్వరితగతిన సంబంధిత రైతుల ఖాతాలలో నగదు జమ చేసే విధంగా అధికారులు సమన్వయంతో కృషి చేయాలని తెలిపారు.

# కెపి హెచ్ బి లో ఘనంగా వేం నరేందర్ రెడ్డి జన్మదిన వేడుకలు.





**కూకట్ పల్లి,డిసెంబర్ 26(వార్తాప్రభ):**తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి సలహాదారు వేం నరేంద్ర రెడ్డి జన్మదినం సందర్భంగా రేవంత్ రెడ్డి సైన్యం వ్యవస్థపాక అధ్యక్షులు పి ఆర్ నాయుడు ఆధ్వర్యంలో రమ్య గ్రౌండ్ వద్ద ఆయన చిత్రపటానికి పాలాభిషేకం చేసి కేక్ కట్ చేసిన అనంతరం వేం నరేంద్ర ని కలసి పుష్పగుచ్ఛం అందజేసి జన్మదిన శుభాకాంక్షలు తెలపటం జరిగింది. ఈ సందర్భంగా పి.ఆర్ నాయుడు మాట్లాడుతూ ఆ భగవంతుని దీవెనలతో నిండు నూరేళ్లు ఆయురారోగ్యాలతో అష్టైశ్వర్యాలతో ఉండాలని అన్నారు. ఈ కార్యక్రమంలో నలినికాంత్,మణి గౌడ్,లడ్డు సాయి,114 డివిజన్ యువజన కాంగ్రెస్ అధ్యక్షుడు రంగస్వామి, కార్యదర్శి భార్గవ్, శివ,సతీష్ లు పాల్గున్నారు.

## వంగవీటి కి నివాళులర్పించిన టిపిసిసి కార్యదర్శి గాలి బాలాజీ

**కూకట్ పల్లి,డిసెంబర్ 26(వార్తాప్రభ):**విజయవాడ తూర్పు నియోజకవర్గం మాజీ శాసనసభ్యులు వంగవీటి మోహనరంగా



36వ వర్ధంతి సందర్భంగా కూకట్ పల్లి కాంగ్రెస్ పార్టీ తరపున టెంపుల్ బస్ స్టాప్ వద్ద రంగా విగ్రహానికి పూలమాలవేసి నివాళులు అర్పించిన అనంతరం వారి చిత్రపటానికి పాల అభిషేకం చేయడం జరిగింది. ఈ సందర్భంగా గాలి బాలాజీ మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ అభివృద్ధి కోసం అహర్నిశలు కష్టపడ్డ వ్యక్తి, తన మరణానంతరం కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రావడానికి కారణమైన వ్యక్తి, బడుగు బలహీనవర్గాల అభివృద్ధి కోసం పరితపించిన గొప్ప నాయకుడు అని కొనియాడారు. ఈ కార్యక్రమంలో టిపిసిసి కార్యదర్శి, కో ఆప్షన్ సభ్యులు గాలి బాలాజీ,కూకటపల్లి కాపు సంఘం అధ్యక్షులు మోటపల్లి భరత్,దాసరి రంగారావు,రంగా మోహన్,శంకర్, పి అర్ నాయుడు, మణి గౌడ్,లడ్డు సాయి,భార్గవ్, శివ,సతీష్,జనసేన సాయి లు పాల్గున్నారు.

## నమ్మిన సిద్ధాంతం కోసం పనిచేసిన నాయకుడు వంగవీటి మోహన రంగా

◆ మాజీ ఎమ్మెల్యే మైనంపల్లి హనుమంత రావు

**కూకట్ పల్లి,డిసెంబర్ 26(వార్తాప్రభ):**నమ్మిన సిద్ధాంతం కోసం పనిచేసిన ప్రజా నాయకుడు దివంగత నేత వంగవీటి మోహన రంగా అని మాజీ ఎమ్మెల్యే మైనంపల్లి హనుమంత రావు అన్నారు. వంగవీటి మోహన రంగా వర్ధంతి సందర్భంగా



కూకట్ పల్లి హౌసింగ్ బోర్డ్ కాలనీలో కాపు సంఘం ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన వర్ధంతి వేడుకలకు హాజరయ్యారు. ఈ సందర్భంగా టెంపుల్ బస్ స్టాప్ లో గల వంగవీటి మోహన రంగా విగ్రహానికి పూల మాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. సందర్భంగా మైనంపల్లి హనుమంత రావు మాట్లాడుతూ నాయకుడంటే నమ్మిన వారికి, ప్రజలకు కష్ట, సుఖాలలో వెన్నంటి ఉన్నవారే నాయకులని ఆ కోవలో దివంగత నాయకుడు వంగవీటి మోహన రంగా ముందు వరుసలో ఉంటారన్నారు. బడుగు బలహీన వర్గాల నాయకున్ని ప్రజలు అభిమానులు నాయకులు ఎప్పటికీ మరువరు. సూర్యచంద్రులు ఉన్నంత వరకు వంగవీటి మోహన రంగా ప్రజల్లో నిలిచి ఉంటారన్నారు. వంగవీటి మోహన రంగా రాజకీయ జీవితం పేద ప్రజల అభ్యున్నతికి, పేదల జీవితాల్లో వెలుగు నింపేందుకు కృషి చేశారని కొనియాడారు. వంగవీటి మోహన రంగా ధైర్యానికి, సాహసానికి నిలువెత్తు సాక్ష్యం అన్నారు. ఈ తరం నాయకులు వంగవీటి మోహన రంగాను ఆదర్శంగా తీసుకుని ఆయన ఆశయ సాధనకు కృషి చేయాలని సూచించారు. కార్యక్రమంలో.కూకట్ పల్లి నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ మాజీ అధ్యక్షుడు శేరి సతీష్ రెడ్డి కూకట్పల్లి నియోజకవర్గ మాజీ అధ్యక్షులు బి బ్లాకు అధ్యక్షులు తూము వేణు,కమిటీ సభ్యులు భరత్, ఎల్ రాజా,డి రంగారావు, గంధం రాజు,ప్రవీణ్ కుమార్, ఫణీంద్ర కుమార్, రేష్మ, నితీష్ గౌడ్, గిరి నాయుడు, శ్రీధర్ చారి, తదితరులు పాల్గొన్నారు.

## శ్రీ హరి హర పుత్ర అయ్యప్ప స్వామి మహా పడిపూజ మహోత్సవంలో పాల్గొన్న.

-మేయర్ శాంతి కోటేష్ గౌడ్, -డిప్యూటీ మేయర్ రెడ్డి శెట్టి శ్రీనివాస్,





**జవహర్ నగర్, డిసెంబర్, 26:( వార్తా ప్రభ)**జవహర్ నగర్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని బాలాజీ నగర్ అయ్యప్ప స్వామి దేవాలయంలో మండల పడిపూజ కార్యక్రమం జరిగింది. ప్రధాన అర్చకులు చంద్రశేఖర్ శర్మ ఆధ్వర్యంలో పూజా కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ చైర్మన్ మరియు డిప్యూటీ మేయర్ రెడ్డి శెట్టి శ్రీనివాస్,ఆలయ ప్రధాన కార్యదర్శి మరియు కార్పొరేటర్ జమాల్పూర్ నవీన్ కుమార్, ముఖ్యఅతిథిగా మున్సిపల్ కార్పొరేషన్ మేయర్ శాంతి కోటేష్ గౌడ్ మరియు మాజీ సర్పంచ్ కారింగులశంకర్ గౌడ్, జవహర్ నగర్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మల్లెపూల శ్రీకాంత్ యాదవ్, కిరణ్, దేవేందర్ రెడ్డి,గుండ బిక్షపతి, రెడ్డి శెట్టి మహేష్, సింగన్న బాలరాజ్, శ్రీనాథ్,కార్పొరేటర్లు, ఎడ్ల శ్రీనివాస్ రెడ్డి,లలిత యాదవ్,ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు కోట్ల చెన్నా రెడ్డి,రంగా శ్రీమన్నారాయణ, సిద్దేశ్వర గురుస్వామి, శ్రీశైలం గురు స్వామి, నరేష్ గురు స్వామి, సంతోష్ గౌడ్ గురు స్వామి, సుధాకర్ గౌడ్ స్వామి, రాజశేఖర్ గురుస్వామి, ఉడుత సంతోష్ గుప్తా గురుస్వామి,భజన బృందం, సదా చారి గురుస్వామి, మరియు బ్రహ్మచారి గురుస్వామి, అధిక సంఖ్యలో మహిళలు మరియు భక్తులు పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించి అన్నప్రసాదాలు స్వీకరించారు.

## జవహర్ నగర్9వ డివిజన్ సంతోష్ నగర్ లో ఇందిరమ్మ ఇళ్ల సర్వేను పరిశీలించిన ఓబీసీ సెల్ అధ్యక్షుడు గజ్వేల్ శంకర్



**జవహర్ నగర్, డిసెంబర్, 26:(వార్తా ప్రభ)**జవహర్ నగర్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధి లోని 9వ డివిజన్ సంతోష్ నగర్ కాలనీలో ఇందిరమ్మ ఇళ్ల సర్వేను పరిశీలించిన ఓబీసీ సెల్ అధ్యక్షుడు గజ్వేల్ శంకర్ ఈ సందర్భంగా గజ్వేల్ శంకర్ మాట్లాడుతూ అసెంబ్లీ ఎన్నికల సమయంలో కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామి ప్రకారం 6 గ్యారంటీలను ఒక్కొక్కటిగా అమలు చేసుకుంటూ ప్రభుత్వం ముందుకెళ్తుంది అన్నారు. ఇప్పటికే మున్సిపల్ కార్పొరేషన్ ప్రతి డివిజన్ లో ఏడు మందితో ఇందిరమ్మ కమిటీలు వేసినట్లు తెలిపారు. సర్వే ఆధారంగా అర్హులైన ప్రతి ఒక్కరికి కాంగ్రెస్ ప్రభుత్వంఇందిరమ్మ ఇల్లు అందిస్తుందన్నారు.

## సమాజ సేవలో కాషాయ దళం!!

◆ దేశం కోసం జీవించిన అటల్ బిహారీ వాజపేయి

◆ కోఆర్డినేటర్ సోమారపు లావణ్య



**పెద్దపల్లి/ గోదావరిఖని: డిసెంబర్ 26 (వార్తాప్రభ ప్రతినిధి)**సమాజ సేవలో కాషాయ దళం బాధ్యతను నిర్వహిస్తున్నదని అని అన్నారు అటల్ బిహారీ వాజపేయి శత జయంతి ఉత్సవాల కోఆర్డినేటర్ సోమారపు లావణ్య. ఈ మేరకు గురువారం వీర్లపల్లి గ్రామంలోని ఈశ్వర కృప ఆశ్రమంలో వృద్ధులకు, అనాధలకు అన్నదానం నిర్వహించారు. ఈ సందర్భంగా లావణ్య మాట్లాడుతూ..... దేశం కోసం జీవించిన అటల్ బిహారీ వాజపేయి సేవలు మరువలేని, అతని మార్గంలో ప్రతి ఒక్కరు నడవాలి అని సూచించారు. కార్యక్రమంలో శివాజీ, రవీందర్, నవీన్, నరహరి, కుమారస్వామి, సతీష్, కెవి రావు, అన్వేష్ తదితరులు పాల్గొన్నారు.

## ముదిరాజ్ సంక్షేమ సంఘం అధ్యక్షునిగా ఆకుల నరేందర్ ఎన్నిక.



**కూకట్ పల్లి,డిసెంబర్ 26(వార్తాప్రభ):**బాలానగర్ డివిజన్ ముదిరాజ్ సంక్షేమ సంఘం అధ్యక్షునిగా ఆకుల నరేందర్ ముదిరాజ్ ఎన్నికయ్యారు. అధ్యక్ష పదవి కోసం పోటీ పడుతున్న వారిలో ఆకుల నరేందర్ ముదిరాజ్, పంజా రామచందర్ ముదిరాజ్, మురళీ ముదిరాజ్ ఉన్నారు. మొదట ఈ ముగ్గురిలో ఎవరినైనా ఏకగ్రీవంగా ఎన్నుకోవడం కోసం ప్రయత్నాలు చేయగా ఎవరికీ సఖ్యత కుదరలేదు, చివరకు ఎన్నిక అనివార్యం అయింది. చివరకు పంజా రామచందర్ ముదిరాజ్, మురళీ ముదిరాజ్ మీద పోటీ పడి ఆకుల నరేందర్ ముదిరాజ్ విజయం సాధించారు. వర్కిన్ ప్రెసిడెంట్ గా బాలింగ్ రాము ముదిరాజ్ ను నియమించారు. ప్రధాన కార్యదర్శిగా పి.రాజు, కోశాధికారిగా విజేందర్ కుమార్ నియమించబడ్డారు. మహిళా ముదిరాజ్ విభాగానికి అధ్యక్షురాలిగా కళకుంట్ల స్వాతి, వర్కింగ్ ప్రెసిడెంట్ గుట్ట తులసి, ప్రధాన కార్యదర్శిగా మునగాల సోని నియమింప బడ్డారు. ఈ సందర్భంగా నరేందర్ మాట్లాడుతూ ముదిరాజ్ ల ఐక్యత సంక్షేమానికి కృషి చేస్తానని అన్నారు. అందరినీ కలుపుకుంటూ సంఘం ఆభివృధికి కృషి చేస్తానని అన్నారు.

## సంక్షేమ సంఘాలు కాలనీ అభివృద్ధికై పనిచేయాలి - ఎమ్మెల్యే కెపి.వివేకానంద్



**కుత్బుల్లాపూర్ డిసెంబర్ 26 (వార్తాప్రభ)** : పేట్ బషీరాబాద్ లోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో 130 - సుభాష్ నగర్ డివిజన్ సూరారం కాలనీ జై శ్రీరామ్ నగర్ కాలనీ నూతన సంక్షేమ సంఘం కార్యవర్గ సభ్యులు గురువారం ఎమ్మెల్యే కెపి.వివేకానంద్ ని మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కెపి.వివేకానంద్ మాట్లాడుతూ... నూతన కార్యవర్గ సభ్యులందరికీ శుభాకాంక్షలు తెలిపారు. కాలనీ అభివృద్ధి బాధ్యత అటు అధికారులు, ప్రజా ప్రతినిధులతో పాటు... ఇటు సంక్షేమ సంఘాలకు ఉన్నట్లయితే కాలనీ వేగవంతంగా అభివృద్ధి చెందుతుంది అని అన్నారు. ఈ కార్యక్రమంలో నూతన అధ్యక్షులు ఎస్.చంద్రశేఖర్, ప్రధాన కార్యదర్శి వేణు ముదిరాజ్,కోశాధికారి ఏ.రాము ముదిరాజ్, వర్కింగ్ ప్రెసిడెంట్ యు .సాయి, వేణు గోపాల్, లోకేష్ రెడ్డి, గడ్డం రాంబాబు, బిక్షపతి చారి, బ్రహ్మయ్య, కోటేశ్వర్ రావు, రమేష్, గంగారాం, రాహుల్ తదితరులు పాల్గొన్నారు.

## పారిశుధ్య కార్మికులకు మాజీ ఎంఎల్ఏ మైనంపల్లి హన్మంతరావు దుప్పట్లు పంపిణీ





**మల్కాజిగిరి డిసెంబర్ 26 (వార్తా ప్రభ (ప్రతినిధి)**మల్కాజిగిరి సర్కిల్ గౌతమ్ నగర్ 141 డివిజన్ హనుమాన్ పేటలో సీనియర్ సిటిజన్స్ అసోసియేషన్ ఏ. వీ స్వామి ఆధ్వర్యంలో గురువారం 20 మంది పారిశుధ్య కార్మికులకు మాజీ ఎంఎల్ఏ మైనంపల్లి హన్మంతరావు దుప్పట్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో సీనియర్ కాంగ్రెస్ నాయకులు వెంకటేష్ యాదవ్, పీ వీ సత్యనారాయణ, శ్రీనివాస్, సిరిగిరి రాజు, రామచందర్, కన్నమల్ల నాగరాజు, జీ ఎన్ వీ సతీష్, సాధు పరమేష్, బాల్ రాజ్ యాదవ్, సానాది శంకర్, ప్రవీణ్, చక్రవర్తి తదితరులు పాల్గొన్నారు.

# ఎడిటోరియల్

## సంక్రాంతికి రోడ్లు సిద్ధమయ్యేనా?

ఏపీలో పెద్ద ఎత్తున చేపడుతున్న రోడ్ల మరమ్మతు పనులు లక్ష్యం మేరకు పూర్తవుతాయా? అనే సందేహాలు వ్యక్తమవుతున్నాయి. రాష్ట్రంలో పూర్తిగా గోతులమయైన రోడ్లను సంక్రాంతి నాటికి బాగు చేయాలనే ఉద్దేశంతో రాష్ట్ర ప్రభుత్వం గుంతల్లేని రహదారుల కార్యక్రమానికి శ్రీకారం చుట్టిన విషయం తెలిసిందే. నవంబర్ 2న మొదలైన ఈ కార్యక్రమంలో సంక్రాంతి నాటికి పాట్ హెూల్ ఫ్రీ రోడ్లు ఉండాలని ప్రభుత్వం లక్ష్యం నిర్దేశించింది. ఇందుకోసం దాదాపు 861 కోట్ల రూపాయలను విడుదల చేసింది. దీంతో రాష్ట్రవ్యాప్తంగా ముమ్మరంగా పనులు జరుగుతున్నా, గత బకాయిలు, వాతావరణ ప్రతికూలతల వల్ల సంక్రాంతి నాటికి లక్ష్యాన్ని చేరుకోవడం కష్టమనే అభిప్రాయం వ్యక్తమవుతోంది. రాష్ట్రంలో 19,911 కిలోమీటర్ల మేర రహదారులపై గోతులు పూడ్చాలని ప్రభుత్వం భావించింది. చాలా రోడ్లు కిలోమీటర్ల మేర గోతులతో నిండిపోవడంతో ప్రయాణం దుర్లభంగా మారింది. ఈ పరిస్థితుల్లో కూటమి ప్రభుత్వం వచ్చీరాగానే రహదారుల మరమ్మతులపై ప్రత్యేకంగా దృష్టి పెట్టి సంక్రాంతి నాటికి వాటిని సుందరంగా తీర్చిదిద్దాలని భావించింది. గత ప్రభుత్వంలో రోడ్లను నిర్లక్ష్యం చేయడంతో ఇతర రాష్ట్రాల నుంచి వచ్చిన వారు జోకులు వేసుకునే పరిస్థితి ఎదురైంది. దీంతో ఇది ఎన్నికల్లో తీవ్ర ప్రభావం చూపింది. దీంతో చంద్రబాబు ప్రభుత్వం వచ్చీరాగానే రోడ్లు మరమ్మతులు చేపట్టాలని నిర్ణయించి 861 కోట్ల రూపాయలను సమకూర్చింది. నవంబర్ నుంచి జనవరి మధ్య 19,911 కిలోమీటర్ల మేర మరమ్మతులు చేయాలని భావించింది. అయితే ప్రస్తుతం నిర్దేశించిన లక్ష్యంలో నాలుగో వంతు మాత్రమే పనులు అయ్యాయి. ప్రభుత్వ గడువు ప్రకారం ఇంకో 20 రోజులు సమయం ఉండగా, మిగిలిన పనులు ఇప్పట్లో పూర్తయ్యేలా కనిపించడం లేదు. ఇటీవల ఈ పనులపై సమీక్షించిన సీఎం చంద్రబాబు ఎమ్మెల్యేలకు ప్రత్యేకంగా క్లాసు పీకారు. సంక్రాంతికి ఇతర ప్రాంతాల నుంచి సొంతూళ్లకు వచ్చేవారు ఎవరూ రోడ్లు బాగాలేవంటూ ఫిర్యాదు చేయకూడదని, అలాంటి విమర్శలు వస్తే స్థానిక ఎమ్మెల్యేలను బాధ్యులు చేస్తామని వార్నింగ్ ఇచ్చారు. కానీ, కొన్ని ప్రధాన సమస్యలు రోడ్ల పనులు ముందుకు వెళ్లకుండా స్పీడ్ బ్రేకర్లుగా మారుతున్నాయని ఇంజనీరింగ్ అధికారులు చెబుతున్నారు. ముఖ్యంగా గత ఏడాది రోడ్ల మరమ్మతులు చేసిన కాంట్రాక్టర్లకు సుమారు రూ.200 కోట్లు బకాయి ఉండిపోయింది. ఈ డబ్బు చెల్లిస్తే కానీ, కొత్త పనులు చేయలేమని కాంట్రాక్టర్లు తెగేసి చెబుతుండటంతో పనులు ముందుకు కదలడం లేదు. వాస్తవానికి కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత చాలెంజ్ గా తీసుకుని గోతులు లేని రోడ్ల కార్యక్రమాన్ని చేపట్టింది. 19,911 కిలోమీటర్ల మేర మరమ్మతుల కోసం 4210 టెండర్లను పిలిచారు. కాంట్రాక్టర్లు ఈ పనులు చేసేందుకు టెండర్లు వేసినా గత బకాయిలు చెల్లించాలనే నిబంధన విధిస్తూ పనులను ఆలస్యం చేస్తున్నారు. మరోవైపు తుఫాన్లు, అల్పపీడనాల వల్ల రాయలసీమ, ఉత్తరాంధ్రలో రోడ్ల పనులు కదలడం లేదు. ప్రభుత్వ నిర్దేశం ప్రకారం డిసెంబర్ మొదటివారంలో 2,511 కి.మీ., రెండో వారంలో 3 వేల కిలోమీటర్లు, మూడు, నాలుగో వారానికి 3,500 కిలోమీటర్లు, జనవరి 15 నాటికి 7,500 కిలోమీటర్లు పూర్తి చేయాలని లక్ష్యం విధించింది. కానీ, ఇప్పటివరకు కేవలం 5 వేల కిలోమీటర్ల మేరే మరమ్మతులు పూర్తయ్యాయి. మరో 20 రోజుల్లో మిగిలిన పనులు చేపట్టే అవకాశం లేకపోవడంతో ప్రభుత్వం ఎలాంటి యాక్షన్ తీసుకుంటుందనేది ఆసక్తి రేపుతోంది.

## పేదల గుండెల్లో గూడు కట్టుకొన్న అమరుడు దివంగత వంగవీటి మోహన రంగా

### ◆ బీజేపీ నాయకులు వడ్లది మాధవరావు



**విజయవాడ పశ్చిమ డిసెంబర్ 26 :(వార్తా ప్రభ ప్రతినిధి)**స్వర్గీయ వంగవీటి మోహన రంగా 36వ వర్ధంతి సందర్భంగా శంకర్ కేఫ్ సెంటర్ రంగా చౌక్ వద్ద రాధా రంగా మిత్రమండలి సభ్యులు వడ్లాని మాధవరావు ఆధ్వర్యంలో రంగా వర్ధంతి కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా స్టేట్ బార్ కౌన్సిల్ మెంబర్ సురా బత్తుల మల్లేశ్వరరావు తెలుగుదేశం పార్టీ ఎన్టీఆర్ జిల్లా వాణిజ్యవిభాగం అధ్యక్షులు సోలంకి రాజు, పాల్గొన్నారు. రంగా విగ్రహానికి పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం పండ్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా మాధవరావు మాట్లాడుతూ వంగవీటి మోహనరంగా పేదల పక్షపాతి అని నిరంతరం పేదల కోసమే తపించేవాడని పేదల గుండెల్లో



గూడు కట్టుకొన్న అమరుడు వి ఎమ్ రంగా అన్నారు. వంగవీటి మోహనరంగా అట్టడుగు నుండి ఎదిగిన వ్యక్తి అని అతను రాజకీయాలలో విజయవాడ నగరాన్ని శాసించే స్థాయికి ఎదిగారని ఆయన భౌతికంగా మనకి దూరమై 36 సంవత్సరాలైనా నేటికీ కూడా విజయవాడ నగరమే కాకుండా రాష్ట్రంలో ప్రతి చోట ఆయన జయంతి, వర్ధంతి కార్యక్రమాలు నిర్వహించడం ఆయన ప్రజల గుండెల్లో ఏ స్థాయిలో ఉన్నారో అనేది దీనికి నిదర్శనమని తెలిపారు, రంగా విగ్రహానికి నివాళులర్పించిన వారిలో ప్రజా కాపునాడు రాష్ట్ర అధ్యక్షులు యర్రం శెట్టి అంజిబాబు, అమరావతి కాపునాడు సంఘం పశ్చిమ నియోజకవర్గం కర్రీ గౌరీ, కాపు నాయకులు మద్దాన లీల ప్రసాద్, వడ్లని హరినాథ్, వడ్లాని శంకర్రావు, పల్లంటి దుర్గారావు, చందన నాగేశ్వరరావు, చందన సతీష్, కలిశెట్టి కనకారావు, కె వి బి శర్మ, మజ్జి మురళి, సనక వెంకటేశ్వరరావు, తదితరులు పాల్గొని రంగా కి ఘనంగా నివాళులర్పించారు

## కొత్తపేట లోని శ్రీ వేణుగోపాలస్వామి వారిని దర్శించుకొన్న రాష్ట్ర యాదవ కార్పొరేషన్ డైరెక్టర్ బత్తుల నాగేశ్వరరావు



**విజయవాడ పశ్చిమ డిసెంబర్ 26 :(వార్తా ప్రభ ప్రతినిధి)** విజయవాడ పశ్చిమ నియోజకవర్గ పరిధిలోని కొత్తపేటలో వేంచేసి ఉన్న.యదువంశస్తులతో నిర్మించబడిన శ్రీ వేణుగోపాలస్వామి వారిని కమిటీ వారి ఆహ్వానం మేరకు రాష్ట్ర యాదవ కార్పొరేషన్ డైరెక్టర్ బత్తుల నాగేశ్వరరావు యాదవ్ గురువారం దర్శించుకున్నారు. ఈ సందర్భంగా కుల పెద్దలు పండితులచే ఆశీర్వచనం గావించారు. అనంతరం ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గుడి యొక్క పూర్వ పరిస్థితి తెలుసుకొని గత 100 సంవత్సరాలు క్రితం యాదవ కులస్తులు చే నిర్మించబడిన గుడిని పూర్వ వైభవగం తెచ్చే విధంగా నేటి పాలకమండలి వారు చేసే అభివృద్ధిని అభినందించారు. మునుముందు జరిగే అభివృద్ధి పనుల్లో ప్రభుత్వ పరంగా సహాయ సహకారాలు అందే విషయంలో తన వంతు కృషి చేస్తానని అలాగే తనకున్న యాదవ కార్పొరేషన్ పరిధిలో ఇక్కడ ఉన్నటువంటి కూలీనాలి చేసుకునేటువంటి యాదవ యువతి యువకులు ఆర్థిక సామాజిక పరంగా ఎదుగుదలపై ప్రభుత్వం ద్వారా వచ్చే బెనిఫిట్స్ అందజేయడంలో కృషి చేస్తానన్నారు. ఈ కార్యక్రమంలో దేవస్థానం పాలకమండలి అధ్యక్షులు వంజరపు సూర్యరావు,సెక్రెటరీ మురపాల దుర్గారావు,. నమ్మి భాను ప్రకాష్ యాదవ్, బూరా కనకారావు, దేవర సురేష్ బాబు, కిలాడి కామేష్, కందుల సుబ్రహ్మణ్యం,ఒమ్మి రమణ, పూజల శ్రీను, డొక్కు దినేష్, తదితరులు పాల్గొన్నారు.

## రాయల్ హెూటల్ సెంటర్లో ఇద్దరు కార్పొరేటర్లు వి ఎమ్ రంగా కి ఘన నివాళులు కీర్తి శేషులు



**విజయవాడ పశ్చిమ డిసెంబర్ 26 :(వార్తా ప్రభ ప్రతినిధి)**దివంగత మాజీ ఎమ్మెల్యే వంగవీటి మోహన రంగా 36 వ వర్ధంతి కార్యక్రమాన్ని గురువారం



53వ డివిజన్ కార్పొరేటర్ మహాదేవు అప్పాజీ రావు, 51వ డివిజన్ కార్పొరేటర్ మరుపిల్ల రాజేష్ లు సమైక్యంగా నిర్వహించారు.రాయల్ హెూటల్ సెంటర్ రంగా విగ్రహము వద్ద పూజా కార్యక్రమాలు ,వందలాది మందికి అన్నదానం,పండ్లు పంపిణీ, నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... పేద ప్రజల గూడు కల్పన కోసం దుండగులు చేతుల్లో అసువులు బాసిన అమరుడు వి ఎమ్ రంగా చిరకాలం పేదల గుండెల్లో గూడు కట్టుకొన్నారన్నారు.

## నవ్యాంధ్ర కాపు సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో దివంగత మాజీ ఎమ్మెల్యే వి ఎమ్ రంగా కి ఘన నివాళులు



**విజయవాడ పశ్చిమ డిసెంబర్ 26 :(వార్తా ప్రభ ప్రతినిధి)**కీర్తిశేషులు దివంగత మాజీ ఎమ్మెల్యే వంగవీటి మోహన్ రంగాకి 36వ వర్ధంతి సందర్భంగా నవ్యాంధ్ర కాపు సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో స్థానిక కుండల మార్కెట్ ఎదురుగా కొవ్వూరు బిల్డింగ్స్ వద్ద ఘన నివాళి అర్పించారు. అనంతరం పేదలకు పళ్ళు పంపిణీ కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమంలో సంఘం గౌరవ సభ్యులు కూరాకుల నాగ మాట్లాడుతూ రంగా మన నుంచి దూరమై 36 సంవత్సరాల పూర్తయినా ఆయన్ని ఇప్పటికే ప్రజలు



ఆరాధిస్తున్నారంటే ఆయన ఒక మహెూన్నతమైన వ్యక్తి, శక్తి, అని పేర్కొన్నారు. రంగా ఆశయాలకు అనుగుణంగా పేదవారికి సేవ చేస్తూ ముందుకు వెళ్తామని ఆయన బాటలోనే ముమ్మందు మరిన్ని సేవా కార్యక్రమాలు చేస్తూ ముందుకు వెళ్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో సంఘ పెద్దలు కొప్పిశెట్టి వెంకటేశ్వర్ రావు , కోన హేమ సుందర్ , తిరుమలనాధుని కిరణ్ కుమార్ , మల్లెపు రాజు, మలమంటి ఆంజనేయులు , పుట్టపు తారక గణేష్, గజరపు మహేష్, చిట్లి రామకృష్ణ , నల్లబెల్లి కనకారావు , బావ రాజు నాగేశ్వరావు, కేబుల్ టీవీ వెంకటేశ్వరరావు , మాదాసు అప్పారావు, పడాల రాంబాబు , శ్రీనివాస్, పాల్గొన్నారు.

## పేదల కోసం జీవితాన్ని త్యాగం చేసిన మహెూన్నత వ్యక్తి వంగవీటి మోహన రంగా

### -వైసీపీ సెంట్రల్ నియోజకవర్గ సమన్వయకర్త మల్లాది విష్ణు

**విజయవాడ పశ్చిమ డిసెంబర్ 26 :(వార్తా ప్రభ ప్రతినిధి)**పేద ప్రజల కోసం జీవితాన్నే త్యాగం చేసిన గొప్ప నాయకులు వంగవీటి మోహన రంగా అని వైసీపీ సెంట్రల్ నియోజకవర్గ సమన్వయకర్త, మాజీ ఎమ్మెల్యే మల్లాది విష్ణు అన్నారు. ఆంధ్రప్రభ కాలనీలోని జనహిత సదనంలో వంగవీటి మోహనరంగా వర్ధంతిని పురస్కరించుకుని ఆయన చిత్రపటానికి డిప్యూటీ మేయర్ అవుతు శ్రీశైలజారెడ్డి, వైసీపీ కార్పొరేటర్లతో కలిసి పూలమాలలు వేసి ఘన నివాళులర్పించారు. క్రమశిక్షణతో కూడిన రాజకీయాలకు నిలువెత్తు నిదర్శనం వంగవీటి మోహనరంగా అని ఈ సందర్భంగా మల్లాది విష్ణు కొనియాడారు. అధిష్టానం నిర్ణయాన్ని తూచా తప్పకుండా పాటించేవారని.. అధికారంలో ఉన్నా, ప్రతిపక్షంలో ఉన్నా ప్రజల తరపున నిలబడే నేతగా చెప్పుకొచ్చారు. గాంధీనగర్ సబ్ జైలులో ఉండి కూడా కృష్ణలంక డివిజన్ నుంచి కార్పొరేటర్ గా గెలుపొందిన వ్యక్తి విజయవాడ చరిత్రలో ఒక్క రంగా గారేనని వ్యాఖ్యానించారు. మహానేత వైఎస్ రాజశేఖరరెడ్డి సహకారంతో తొలిసారి అసెంబ్లీకి ఎన్నికై.. నగర ప్రజలకు విశేష సేవలందించారన్నారు. భారీవర్షాలు, వరదలకు నగరంలోని అనేక ప్రాంతాలు ముంపునకు గురైన సమయంలో దగ్గరుండి బాధితులను ఆదుకున్నారన్నారు. అటువంటి నేత గూర్చి ఎంత తెలుసుకున్నా.. తెలుసుకోవలసింది ఇంకా మిగిలే ఉంటుందన్నారు. రంగా లాంటి నేతలు ఇద్దరు ఉంటే ఆంధ్రప్రదేశ్ రాజకీయాలను మార్చివేయవచ్చని ఆనాడు కోన ప్రభాకరరావు అన్న మాటలు అక్షర సత్యమని మల్లాది విష్ణు అన్నారు. రాజకీయాలలోకి రావాలనుకునే యువతకు ఆయనొక రోల్ మోడల్ గా అభివర్ణించారు.

**విజయవాడను పోరాటాల గడ్డగా మార్చిన నేత** 1983 నుంచి 1989 వరకు నాటి తెలుగుదేశం ప్రభుత్వ నిరంకుశ విధానాలపై వీఎం రంగా చేసిన అలుపెరుగని పోరాటాలను ఈ సందర్భంగా మల్లాది విష్ణు గుర్తుచేసుకున్నారు. అప్పటి ఎన్టీఆర్ ప్రభుత్వ ప్రజావ్యతిరేక నిర్ణయాలకు వ్యతిరేకంగా రోడ్డుపై ఆమరణ నిరాహార దీక్ష చేసిన ధీశాలి అని చెప్పుకొచ్చారు. తనపై నాటి టీడీపీ ప్రభుత్వం ఎన్ని దాష్టీకాలకు తెగబడినా.. ఎక్కడా వెనుకంజ వేయకుండా వాటన్నింటినీ సమర్థవంతంగా ఎదుర్కొన్నారన్నారు. శిరోముండనం, లాకప్ డెత్ లు వంటి దుశ్చర్యలకు తెగబడుతూ నాటి ఎన్టీఆర్ ప్రభుత్వం పౌరుల హక్కులను కాలరాస్తున్న తరుణంలో.. ప్రజలకు అండగా నిలిచారన్నారు. నాడు తెలుగుదేశం ప్రభుత్వం ప్రజాస్వామ్యానికి వ్యతిరేకంగా పోలీస్ బిల్లు తీసుకొచ్చిన సమయంలో.. పేదల తరపున పోరాటాలు చేసిన ఏకైక నాయకులు రంగా అని చెప్పారు. ఆయన నాయకత్వంలో విజయవాడ నగరం ఉద్యమాలకు వేదికగా మారిందన్నారు. కనుకనే కులాలు, మతాలు, ప్రాంతాలతో సంబంధం లేకుండా అందరి గుండెల్లో చిరస్థాయిగా గూడు కట్టుకున్నారన్నారు.

**వీఎం రంగా స్ఫూర్తితో 26 వేల మందికి పట్టాల పంపిణీ**

పేద ప్రజల కోసం దివంగత నేత వంగవీటి మోహన రంగా ఆఖరి క్షణం వరకు పోరాటం చేశారని.. ఆయన స్ఫూర్తితో 2019-24 మధ్య కాలంలో 26 వేల మంది పేదలకు ఇంటి స్థలాలపై సర్వ హక్కులు కల్పించేందుకు గత వైఎస్సార్ కాంగ్రెస్ ప్రభుత్వం విశేషంగా కృషి చేసిందన్నారు. జీవో నెం.105 ద్వారా గతంలో పునరావాస లబ్ధిదారులకు కేటాయించిన రాజరాజేశ్వరి పేట, వాంబేకాలనీలోని 2,763 ఇళ్లకు రిజిస్ట్రేషన్లను పూర్తిచేయడం జరిగిందన్నారు. నిషేధిత భూముల జాబితా సెక్షన్ 22(ఏ) లో ఉన్న భూములను సదరు జాబితా నుంచి తొలగించి.. నార్త్ మండల పరిధిలోని 20,944 కుటుంబాలకు రిజిస్ట్రేషన్ హక్కు కల్పించడంతో ఎంతో కాలంగా ఎదుర్కొంటున్న భూసమస్యకు శాశ్వత పరిష్కారం లభించిందన్నారు. జీవో నెం. 60 ద్వారా 100 గజాల లోపు ఉన్న 115 కుటుంబాలకు ఇళ్లకు ఉచితంగా రిజిస్ట్రేషన్లు చేయడమైందని పేర్కొన్నారు. నందమూరినగర్లోని ఆర్ %డ% బి స్థలంలో 69 మంది నివాసులు



దశాబ్ధాలుగా ఎదుర్కొంటున్న ఇళ్ల స్థలాల రెగ్యులరైజేషన్ సమస్యకు జీవో నెం. 11 ద్వారా పరిష్కారం చూపడమైందని తెలిపారు. అలాగే కస్తూరిభాయిపేట, గిరిపురం పరిధిలోని నిరంభ్యతర ప్రభుత్వ భూముల్లోని ఇళ్ల స్థలాలను రెగ్యులరైజేషన్ చేసి.. 98 మంది లబ్ధిదారులకు హక్కుతో కూడిన పట్టాలు అందజేసినట్లు వివరించారు. కానీ ప్రభుత్వం మారిన తర్వాత కూటమి నేతలు పేదల ఇళ్ల రిజిస్ట్రేషన్ పేరుతో అక్రమంగా డబ్బులు వసూలు చేస్తున్నారని... వారి మాయలో పడొద్దని ఈ సందర్భంగా ప్రజలకు సూచించారు. అర్హులైన ప్రతిఒక్కరూ తమ తమ వార్డు సచివాలయాల పరిధిలో వీఆర్వోలను సంప్రదించినట్లయితే.. ఇళ్లను రెగ్యులరైజ్ చేసి హక్కుతో కూడిన పట్టాలు అందజేయడం జరుగుతుందన్నారు. డిప్యూటీ మేయర్ అవుతు శ్రీశైలజారెడ్డి మాట్లాడుతూ.. ప్రజల కష్టాలను సొంత కష్టాలుగా పోరాడి విజయవాడ నగర ప్రజల హృదయాలలో వీఎం రంగా సుస్థిర స్థానాన్ని ఏర్పరచుకున్నారన్నారు. అనంతరం పలువురు వక్తలు ప్రసంగించారు. కార్యక్రమంలో వైసీపీ కార్పొరేటర్లు యరగొర్ల తిరుపతమ్మ శ్రీరాములు, ఇసరపే దేవి రాజారమేష్, నాయకులు అలంపూర్ విజయ్, హాఫీజుల్లా, గుండె సుందర్ పాల్, యర్రంశెట్టి అంజిబాబు, కాళ్ల ఆదినారాయణ, మేడా రమేష్, తోపుల వరలక్ష్మి, పేరం త్రివేణిరెడ్డి, అభిమానులు, పార్టీ శ్రేణులు పెద్దసంఖ్యలో పాల్గొన్నారు.

## జాతర మండి ద్వితీయ వార్షికోత్సవంలో పాల్గొన్న దారపనేని







**కనిగిరి డిసెంబర్ 26 వార్తా ప్రభ ప్రతినిధి**కనిగిరి నియోజకవర్గం పామూరు మండలం తూర్పు కోడిగుడ్లపాడు గ్రామస్తులు విజయవాడ వెనికేపాడు లోని మధువన్ గ్రూప్ ఆఫ్ హెూటల్స్ ప్రాంగణంలో నిర్వహిస్తున్న అరబికన్ జాతర మండి రెస్టారెంట్ ద్వితీయ వార్షికోత్సవ సంబరాలు గురువారం ఘనంగా నిర్వహించారు. ఈ వార్షికోత్సవ వేడుకల్లో కనిగిరి మాజీ ఏఎంసీ చైర్మన్ పాల్గొని కేక్ కట్ చేసి కస్టమర్లకు, రెస్టారెంట్ నిర్వహకులకు అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో తూర్పు కోడిగుడ్లపాడు మాజీ ఎంపీటీసీ చెనికల పెదమాల కొండయ్య, మానం మల్లికార్జునరావు అండ్ బ్రదర్స్, చెనికల చిన్న మాల కొండయ్య, విజయవాడ గాంధీభవన్ రోడ్డులో ఉన్న జాతరమండి ప్రోప్రైటర్ పాశం రోశయ్య యాదవ్, మాధురి ఫాస్ట్ ఫుడ్ హెూటల్ ప్రోపరేటర్ కొండారెడ్డి, మర్రి వెంకటనారాయణ, మర్రి నాగార్జున, నారాయణ, పట్టెబోయిన నరేష్, చెనికల మహేష్, రాజేష్, సతీష్ తదితరులు జాతర మండి రెస్టారెంట్ ద్వితీయ వార్షికోత్సవ ఉత్సవాల్లో పాల్గొన్నారు.

## కిమ్స్ శిఖర హాస్పిటల్ లో క్లిష్టమైన శస్త్ర చికిత్స





**విజయవాడ పశ్చిమ డిసెంబర్ 26 :(వార్తా ప్రభ ప్రతినిధి)** గుంటూరు మంగళ దాస్ నగర్ లో గల కిమ్స్ శిఖర హాస్పిటల్ లో క్లిష్టమైన శస్త్ర చికిత్సను నిర్వహించినట్టు కిమ్స్ శిఖర హాస్పిటల్ సర్జికల్ గ్యాస్ట్రోఎంటరాలజిస్ట్ డాక్టర్ రావెళ్ల విష్ణు ప్రసాద్ తెలిపారు. ఈ సందర్భంగా ఆయన గురువారం మీడియా ప్రతినిధులతో మాట్లాడుతూ వెంకటరమణ అనే 30 సంవత్సరాల యువకుడు ద్విచక్ర వాహనంపై గుంటూరు నుంచి మాచర్ల వెళుతుండగా ప్రమాద శత్రువు బైకు అదుపుతప్పి కాలువలో ఇనుప కడ్డీల పై పడిపోయాడు ఇనుప కడ్డీలు అతని పొత్తికడుపులో చచ్చుకుపోవడంతో కీలక అవయవాల తీవ్ర గాయాల వల్ల ప్రాణాపాయం ఏర్పడింది. బాధితుడిని వెంటనే గుంటూరులోని కిమ్స్ శిఖర హాస్పిటల్ కి తీసుకురావడం జరిగింది. శిఖరా కిమ్స్ హాస్పిటల్, వైద్య బృందం క్లిష్టమైనమైనసర చికిత్స చేసి యువకుడు ప్రాణాలను కాపాడారు. ఇప్పుడు పేషంట్ పరిస్థితి మెరుగవడంతో డిశ్చార్జ్ చేసి ఇంటికి పంపించారు. ఇంతటి క్లిష్టమైన శాస్త్ర చికిత్స చేసినందుకు హాస్పిటల్ డాక్టర్స్ బృందాన్ని పేషెంట్ కుటుంబ సభ్యులు ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎమర్జెన్సీ స్పెషలిస్ట్ డాక్టర్ మల్లంపాటి రాజశేఖర్, క్రిటికల్ కేర్ స్పెషలిస్ట్ డాక్టర్ భరత్ మరియు వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

## టిసిఎస్ కు కెబిఎన్ విద్యార్థుల ఎంపిక





**విజయవాడ పశ్చిమ, డిసెంబరు 26:(వార్తా ప్రభ ప్రతినిధి)**ప్రముఖ సాఫ్ట్ వేర్ కంపెనీ టి.సి.ఎస్. నిర్వహించిన ప్రాంగణ ఎంపికల్లో తమ కళాశాలకు చెందిన 21 మంది విద్యార్థులు ఎంపికైనట్లు కెబిఎన్ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ జి.కృష్ణవేణి చెప్పారు. ఏడాదికి రూ.2.8 లక్షల ప్యాకెజ్ తమ విద్యార్థులు అందుకున్నారని తెలిపారు. గురువారం కళాశాలలో నిర్వహించిన కార్యక్రమంలో విద్యార్థులను కళాశాల సెక్రటరీ అండ్ కరస్పాండెంట్ డాక్టర్ టి.శ్రీనివాసు, హిందూ హై స్కూల్స్ కమిటీ అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసర్ డాక్టర్ వి.నారాయణరావు అభినందించారు. పట్టుదలతో ఉద్యోగంలో మరిన్ని ఉన్నత శిఖరాలను చేరుకోవాలని సూచించారు. వైస్ ప్రిన్సిపాల్స్ డాక్టర్ ఎం.వేంకటేశ్వరరావు, పి.ఎల్.రమేశ్, డాక్టర్ కె.రామకృష్ణ ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

## అఖిల భారత అంతర్ విశ్వవిద్యాలయాల నెట్బాల్ పోటీలకు కేబీఎన్ విద్యార్థులు



**విజయవాడ పశ్చిమ, డిసెంబరు 26:(వార్తా ప్రభ ప్రతినిధి)**ఇటీవల స్థానిక ఎస్ ఆర్ ఆర్ అండ్ సివిఆర్ గవర్నమెంట్ డిగ్రీ కళాశాలలో జరిగిన కృష్ణ యూనివర్సిటీ అంతర్ కళాశాలల పురుషుల నెట్ బాల్ టోర్నమెంట్లో తమ కళాశాల నెట్బాల్ జట్టు అద్భుతమైన ప్రదర్శనను కనబరిచి యూనివర్సిటీ ఛాంపియన్ గా నిలిచి, త్వరలో రాజస్థాన్లో జరగబోయే అఖిలభారత అంతర్ విశ్వవిద్యాలయాల పురుషుల నెట్ బాల్ పోటీలకు ఎంపికైనట్లు కెబిఎన్ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ జి.కృష్ణవేణి చెప్పారు. తమ విద్యార్థులు వై.సాయి, ఎస్ కే యాసీన్, బి. దుర్గాప్రసాద్, కె.అభిషేక్ జాతీయ పోటీలకు ఎంపికయ్యారని తెలిపారు. వీరికి శిక్షణ ఇచ్చిన వ్యాయామ విభాగాధిపతి డి హేమచంద్రరావుని అభినందించారు. హిందూ హై స్కూల్స్ కమిటీ విద్యాసంస్థల అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసర్ డాక్టర్ వి నారాయణ రావు, వైస్ ప్రిన్సిపాల్ పి ఎల్ రమేష్, డాక్టర్ ఎం వెంకటేశ్వరరావు, డాక్టర్ కె రామకృష్ణ వీరిని అభినందించారు.



## ఘనంగా రంగా వర్ధంతి

**మచిలీపట్నం డిసెంబర్ 26 (వార్తా ప్రభ ప్రతినిధి)** మచిలీపట్నం రేవతి సెంటర్లో గల రంగా విగ్రహం కు మచిలీపట్నం జనసేన ఇంచార్జ్ బండి రామకృష్ణ మంత్రి కొల్లు రవీంద్ర తనయుడు కొల్లు పునీత్ మచిలీపట్నం మున్సిపల్ మాజీ చైర్మన్ మోటు ప్రసాదు లు పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. వంగవీటి మోహన రంగా 37వ వర్ధంతి కార్యక్రమం ను మచిలీపట్నం కాపునాడు నాయకుల ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. బడుగు, బలహీన, బహుజనులు నాయకుడుగా కృష్ణాజిల్లా విజయవాడ ప్రాంతం కు చెందిన వంగవీటి మోహన రంగాకు జోహార్లు అర్పించారు. ఈ సందర్భంగా మంత్రి తనయుడు కొల్లు పునిత్ మాట్లాడుతూ హైదరాబాద్ ప్రాంతం చుట్టూ తిరిగే రాజకీయాలు విజయవాడకు మళ్లించిన ఏకైక నాయకుడు వంగవీటి మోహనరంగా అని అన్నారు. విజయవాడలో పలు ప్రాంతాలలో కార్మిక నాయకుడిగా ఎదిగిన ఆయన తక్కువ సమయంలో ప్రజల్లో మంచి గుర్తింపు, ఆదరణ పొందారని, విజయవాడ నగరంలో రంగా సేవలు పొందని ఇల్లు లేదని అన్నారు. ఆయన భౌతికంగా మనతో లేకపోయినా మానసికంగా తన ఆశయాలు రంగా అభిమానులలో ఉంటాయని ఆయన సేవలను కొనియాడారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం తెలుగు యువత ఉపాధ్యక్షుడు అసిం బేగ్, మచిలీపట్నం టౌన్ తెలుగు అధ్యక్షుడు , మచిలీపట్నం మున్సిపల్ మాజీ వైస్ చైర్మన్ కాశీ విశ్వనాథం, కూటమి నాయకులు, రంగా అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

## ట్రాఫిక్ అవుట్ పోస్ట్ పై దృష్టి చాలించని ఈస్ట్ ట్రాఫిక్ పోలీసులు

### కదిలించే నాథుడు లేకపోవుటచే గబ్బు గబ్బు చేస్తున్న పూల వ్యాపారులు.....

### పదోన్నతి మోజులో ఆచితూచి విధులను నిర్వర్తిస్తున్న ఈస్ట్ ట్రాఫిక్ అధికారులు....



**గుంటూరు డిసెంబర్ 26 ( వార్తాప్రభ ప్రతినిధి ):**– రైతు అరకు చేతబట్టి ఎద్దులను అదిలించడంలో ఆదమరిస్తే అది సాలు తప్పినట్లుగా ఈస్ట్ ట్రాఫిక్ అధికారులు విధుల పట్ల ఎవరికి వారే యమునా తీరేగా వ్యవహరిస్తుండటంతో అదే అదునుగా భావించిన పూల వ్యాపారులు నిత్య కళ్యాణం పచ్చతోరణాన్ని తలపించే రీతిలో వారికి వారే ఇష్టమొచ్చిన రీతిలో అవుట్ పోస్ట్ వద్ద ఎడ్డి మడ్డిగా ఉంచుతున్నారు. వివరాల్లోకి వెళ్ళితే ఈస్ట్ ట్రాఫిక్ పోలీస్ స్టేషన్ పరిధిలో గల గాంధీ పార్క్ లో ఉన్న ఈస్ట్ ట్రాఫిక్ అవుట్ పోస్ట్ ఎదురుగా పూలవర్తకులు ఆక్రమించుకొని నానా రోత చేస్తున్నను ఈస్ట్ ట్రాఫిక్ పోలీసులు ఏమాత్రం పట్టించుకోకుండా కాలయాపన విధులు నిర్వర్తిస్తుండడంతో ప్రజలు ఆగ్రహాన్ని వ్యక్తం చేస్తూ కారాలు మిరియాలు నూరుతున్నారు ... సంబంధిత ఈస్ట్ ట్రాఫిక్ పోలీసులు జోక్యం చేసుకుని ట్రాఫిక్ అవుట్ వద్ద నిత్యం యద్దేశ్చగానే కొనసాగుతున్న పూల వ్యాపారుల రాదాంతాన్ని శాశ్వతంగా అరికట్టే దిశగా తమ విధుల కర్తవ్యాన్ని బాధ్యతగా నిర్వర్తించగలరని రవాణా దారులు ఆకాంక్షిస్తున్నారు.

## కొండపల్లిలో అర్బన్ మార్కెట్

**ఇబ్రహీంపట్నం డిసెంబర్ 26(వార్తా ప్రభ ప్రతినిధి)**:– కొండపల్లి మెప్మా ఆధ్వర్యంలో స్థానిక బీ కాలనీ సెంటర్ లో గురువారం అర్బన్ మార్కెట్ ను ప్రారంభించారు.



ఈ మార్కెట్ లో స్వయం సహాయక సంఘ సభ్యులు తయారు చేసిన వస్తువులను మార్కెటింగ్ చేశారు. అర్బన్ మార్కెట్ కు విశేష స్పందన లభించింది. మార్కెట్ ను పట్టణ సమాఖ్య ప్రెసిడెంట్ సిహెచ్.వెంకటేశ్వరమ్మ పర్యవేక్షించారు. మెప్మా సీఎంఎం శ్రీధర్, సీవోలు వెంకట నరసమ్మ, వెంకయ్య, ఆర్పీలు పాల్గొన్నారు.

## విజయవాడ 50వ డివిజనులో ఘనంగా భారత కమ్యూనిస్టు పార్టీ శత జయంతి వేడుకలు



**విజయవాడ పశ్చిమ డిసెంబర్ 26 :(వార్తా ప్రభ ప్రతినిధి)**విజయవాడ పశ్చిమ నియోజకవర్గ పరిధిలోని 50 వ,డివిజన్ గొల్లపాలెం గట్టు మహంతీపురం సెంటర్ లో కార్మిక విజ్ఞాన సమితిహో వద్ద భారత కమ్యూనిస్టు పార్టీ శత జయంతి ఉత్సవాలు గురువారం ఘనంగా నిర్వహించారు. నగర పార్టీ కార్యదర్శి జి. కోటేశ్వరరావు జండా ఆవిష్కరణ చేసి, ప్రజలకు పుచ్చకాయలు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా జి. కోటేశ్వరరావు, తాడి పైడియ్య, మాట్లాడుతూ భారత కమ్యూనిస్టు పార్టీ 99 సంవత్సరాలు పూర్తి చేసుకొని, ఈ రోజున 100వ సంవత్సరంలో



అడుగు పెడుతున్న సందర్భంగా భారత కమ్యూనిస్టు పార్టీ శత జయంతి ఉత్సవాలు జరుపుకుంటున్నాము. మన దేశ స్వాతంత్ర్య పోరాటంలో పోరాడిన పార్టీలు రెండే, దానిలో బ్రిటీషు వారికి వ్యతిరేకంగా సంపూర్ణ స్వరాజ్యం కోసం పోరాడిన పార్టీ భారత కమ్యూనిస్టు పార్టీ అని గుర్తు చేశారు. ఈ దేశంలో భూమి కోసం భుక్తి కోసం ప్రజలకు లక్షల ఎకరాల భూమిని పంచినటువంటి పార్టీ దేశంలో భారత కమ్యూనిస్టు పార్టీ మాత్రమే. ఆకలి చావులుహొ ఉన్నంతకాలం ఎర్ర జండా నిలిచి ఉంటదని కావున ప్రజానీకం ఎర్ర జండా పార్టీలను పార్లమెంట్,అసెంబ్లీకి పంపించడం ద్వారా ప్రజాసమస్యల పరిష్కారానికై కృషి చేస్తామన్నారు. ఈ రోజు తుమ్మలపల్లి కళాక్షేత్రం నుండి మధ్యాహ్నం 3 గంటలకు ప్రజాప్రదర్శన బయలుదేరి లెనిన్ సెంటర్లో 4 గంటలకు బహిరంగసభ ఏర్పాటు చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో పార్టీ కార్యకర్తలు, సానుభూతిపరులు, ప్రజానీకం అందరు పాల్గొని జయప్రదం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో పిట్ట అప్పారావు, మోకా దుర్గారావు, బోరా రామకృష్ణ, పగిడికత్తుల రాము, కాగితాల కనకారావు, బల్లా నరసింహరాజు, కొక్కిలిగడ్డ సత్యనారాయణ, సయ్యద్ అకీం, బోళ్ళ వాసు, నడకుదిటి సూర్యనారాయణ రాజు, రావాడ దేవుడమ్మ, బిరుడుకోట కనకారావు, మిత్తింటి గోపీకృష్ణ, సీరం రవి, పీత శేఖర్, పోలాసి వెంకటేశ్వరరావు, హరిమానిక్యం సాయి, కర్రి వెంకట లోకేష్, మోకా ఏడుకొండలు, పీత కోటేశ్వరరావు, కర్రి వీర్రాజు, పెద్దాడ బాబ్జీ, చెక్కా శ్రీను తదితరులు పాల్గొన్నారు.

## వీఎం రంగా నాయకత్వంలో పనిచేసినందుకు గర్వపడుతున్నా..

### –వైసీపీ సెంట్రల్ నియోజకవర్గ సమన్వయకర్త మల్లాది విష్ణు



**విజయవాడ పశ్చిమ డిసెంబర్ 26 :(వార్తా ప్రభ ప్రతినిధి)**పేదలకు అండగా నిలిచేతత్వమే వంగవీటి మోహన రంగాకి ప్రజల హృదయాల్లో సుస్థిర స్థానం సంపాదించి పెట్టిందని వైసీపీ సెంట్రల్ నియోజకవర్గ సమన్వయకర్త, మాజీ ఎమ్మెల్యే మల్లాది విష్ణు అన్నారు. వీఎం రంగా వర్ధంతిని పురస్కరించుకుని పాయకాపురంలోని ఆయన విగ్రహానికి డిప్యూటీ మేయర్ అవుతు శ్రీశైలజారెడ్డి, వైసీపీ కార్పొరేటర్లతో కలిసి పూలమాలలు వేసి ఘన నివాళులర్పించారు. 1980 నుంచి 1989 మధ్య దాదాపు దశాబ్ద కాలంపాటు రంగా నాయకత్వంలో పనిచేసే అవకాశం లభించడం తనకు దక్కిన అదృష్టంగా భావిస్తున్నట్లు మల్లాది విష్ణు తెలిపారు. తాను రెండు సార్లు ఎమ్మెల్యేగా ఎన్నికవడానికి మహానేత వైఎస్ రాజశేఖరరెడ్డి, దివంగత నేత వంగవీటి మోహన రంగా ఆశీస్సులు ఎంతగానో ఉన్నాయన్నారు. పేద ప్రజలందరికీ పట్టాలివ్వాలన్న రంగా సంకల్పాన్ని.. గత జగనన్న ప్రభుత్వం నెరవేర్చిందని ఈ సందర్భంగా చెప్పుకొచ్చారు.

**కాపుల కల సాకారం చేశాం** రాబోయే తరాలు వంగవీటి మోహన రంగా పేరు స్మరించుకునే విధంగా ఎల్బీఎస్ నగర్లో రూ. కోటి 25 లక్షల వ్యయంతో నిర్మించిన కాపు కళ్యాణ మండపానికి ఆయన పేరు పెట్టినట్లు మల్లాది విష్ణు తెలిపారు. తెలుగుదేశం గత ప్రభుత్వంలో కాపు కళ్యాణ మండపాన్ని కేవలం జీవోలకే పరిమితం చేశారని ఆరోపించారు. గులాబీతోట, రాధానగర్లలో నిర్మిస్తున్నట్లు శిలాఫలకాలు వేసి హడావుడి చేసినా.. ఏమాత్రం కార్యరూపం దాల్చలేదన్నారు. కానీ వైఎస్సార్ కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత 2020లో ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డితో నేరుగా మాట్లాడి కళ్యాణ మండపం నిర్మాణానికి రూ. కోటి నిధులు మంజూరు చేయించడం జరిగిందన్నారు. ఈ మేరకు డిసెంబర్ 29, 2021 న రాష్ట్ర ప్రభుత్వం జీవో నెం.165 విడుదల చేసినట్లు గుర్తుచేశారు. ఫిబ్రవరి 23, 2023న ఎల్బీఎస్ నగర్ లో కాపు కళ్యాణ మండపం నిర్మాణానికి శంకుస్థాపన జరగగా.. ఏడాది కాలంలోనే పనులు పూర్తి చేసుకుని మార్చి 14, 2024 న సకల హంగులతో ప్రారంభించుకోవడం జరిగిందన్నారు. అలాగే కాపు నేస్తం ద్వారా నియోజకవర్గంలో 2,583 మందికి రూ. 12.74 కోట్ల లబ్ది చేకూరినట్లు వివరించారు. కనుక భౌతికంగా రంగా మన మధ్య లేకపోయినా.. ఆయన నింపిన స్ఫూర్తి ప్రతిఒక్కరిలో ఎప్పటికీ బ్రతికే ఉంటుందని మల్లాది విష్ణు తెలియజేశారు. అనంతరం పేదలకు పండ్లు పంపిణీ చేశారు. కార్యక్రమంలో 64 వ డివిజన్ వైసీపీ కార్పొరేటర్ యరగొర్ల తిరుపతమ్మ శ్రీరాములు, నాయకులు అలంపూర్ విజయ్, హాఫీజుల్లా, సవరం కోటేశ్వరరావు, అభిమానులు, పార్టీ శ్రేణులు పెద్దసంఖ్యలో పాల్గొన్నారు.

## బెస్తపాలెంలో ఇంటింటా టిడిపి సభ్యత్వ నమోదు



**కలువాయి డిసెంబర్ 26 (వార్తాప్రభ)** శ్రీ పొట్టి శ్రీరాములు నెల్లూరు జిల్లా కలువాయి మండలం లో వెంకటగిరి శాసనసభ్యులుశ్రీ కురుగొండ్ల రామకృష్ణ ఆదేశాల మేరకు గ్రామంలోని ప్రతి కార్యకర్తకు మరియు ప్రజలకు తెలుగుదేశం పార్టీ సభ్యత్వ ఉండాలని 20వ బూత్ గిరిజన కాలనీ మరియు బెస్త పాలెం నందు ఇంటింటా సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ కార్యక్రమంలో కలువాయి మండల తెలుగుదేశం పార్టీ నాయకులు చల్లా రఘురామి రెడ్డి పాల పిచ్చిరెడ్డి డబ్ల్యూఏ అధ్యక్షులు చల్లా విజయ్ భాస్కర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## జనసేన పార్టీని నాయకురాలు తిరుపతి అనూష ఆధ్వర్యంలో వి ఎమ్ రంగా కి ఘన నివాళులు





**విజయవాడ పశ్చిమ డిసెంబర్ 26 :(వార్తా ప్రభ ప్రతినిధి)**బడుగు బలహీన వర్గాల కోసం ప్రాణాలు కోల్పోయిన పేదల పాలిట పెన్నిధి వంగవీటి మోహన రంగా భౌతికంగా లేకపోయినా ప్రజల గుండెల్లో చిరస్థాయిగా ఉన్నారని జనసేన పార్టీ నాయకురాలు తిరుపతి అనూష అన్నారు. దివంగత వి ఎమ్ రంగా 36వ వర్ధంతి సందర్భంగా జనసేన పార్టీ నాయకురాలు తిరుపతి అనూష పార్టీ కార్యాలయంలో గురువారం రంగా చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఆమె పై విధంగా మాట్లాడారు. ఇంకా ఆమె మాట్లాడుతూ ఎందరో పేద ప్రజలకి అండగా ఉండి అనేది అనేక మందికి సహాయం చేశారని రంగా ని ఆదర్శంగా తీసుకొని అదేవిధంగా నేటి యువత కూడా ప్రజలకు సహాయం చేయాలన్నారు. ఈ సందర్భంగా బాట చారుల పండ్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో జనసేన పార్టీ విజయవాడ ప్రచార కమిటీ కోఆర్డినేటర్ తిరుపతి సురేష్, జనసేన పార్టీ ఐ టి కోఆర్డినేటర్ మంతాపురం రాజేష్, ఎమ్ డి అయ్యాజ్, తిరుమరెడ్డి గణేష్, దారపు రెడ్డి ఉదయ్ భాస్కర్, శ్రీనివాసులు, క్రాంతి కుమార్, బండి బ్రహ్మం, తదితరులు పాల్గొన్నారు.

## షెడ్యూల్డ్ కులాలకు సంబంధించి సోషల్ ఆడిట్ ఆఫ్ కాస్ట్ సర్వే...జిల్లా కలెక్టర్



**మచిలీపట్నం డిసెంబర్ 26 (వార్తా ప్రభ ప్రతినిధి)** ఈనెల 26వ తేదీ నుండి జనవరి 6వ తేదీ వరకు జిల్లాలోని అన్ని గ్రామ వార్డు సచివాలయాల్లో సోషల్ ఆడిట్ ఆఫ్ క్యాస్ట్ సర్వే ఆఫ్ షెడ్యూల్ క్యాస్ట్ నిర్వహించుటకు ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసిందని జిల్లా కలెక్టర్ డీకే బాలాజీ గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. ఇందుకోసం ఈనెల 26వ తేదీ నుంచి అన్ని గ్రామా, వార్డు సచివాలయాల్లో షెడ్యూల్ కులాల కుల సర్వే డేటాను ప్రదర్శించాలని, ఈనెల 26 నుండి 31వ తేదీ వరకు ఈ సర్వే డేటా పై ఏవైనా అభ్యంతరాలు ఉన్నచో లిఖితపూర్వకంగా తెలియపరచాలని, ఈనెల 26వ తేదీ నుంచి జనవరి 6వ తేదీ వరకు గ్రామ వార్డు సచివాలయాల్లో ప్రజల నుండి వచ్చిన అభ్యంతరాలను ఆన్లైన్లో నమోదు చేయడం మరియు డేటాను నిర్ధారణ చేయడం జరుగుతుందని, జనవరి 10వ తేదీన అన్ని గ్రామా వార్డు సచివాలయంలో తుది కుల కులాల సర్వే డేటాను ప్రచురిస్తారని తెలిపారు. ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం 2024 సంవత్సరంలో జనవరి, ఫిబ్రవరి మాసాల్లో నిర్వహించిన క్యాస్ట్ సర్వే డేటా ప్రకారం సోషల్ ఆడిట్ ఆఫ్ క్యాస్ట్ సర్వే ఆఫ్ షెడ్యూల్ క్యాస్ట్ నిర్వహించడం జరుగుతుందన్నారు. కావున జిల్లాలోని షెడ్యూల్డ్ కులాలకు చెందిన వ్యక్తులు మీ మీ గ్రామ వార్డు సచివాలయాల్లో ప్రదర్శించిన సర్వే నివేదిక వివరాలను పరిశీలన చేసుకుని నిర్ధారణ చేసుకోవాలని, ఏవైనా అభ్యంతరాలు ఉంటే లిఖితపూర్వకంగా తెలియచేయాలని కోరారు. షెడ్యూల్డ్ కులాలకు చెందిన వారందరూ ఈ అవకాశమును సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు.

## ద్విచక్ర వాహనాలు చోదకులపై వెస్ట్ జోన్ పోలీసుల ముప్పేట దండయాత్ర

### గగ్గోలు పెడుతున్న వాహనాలు యజమానులు జరిమానాలు చెల్లించండి ముందుకు వెళ్ళండి

### మొత్తుకున్నా వదిలేదేలే...అంటున్న పోలీసులు



**విజయవాడ పశ్చిమ డిసెంబర్ 26 :(వార్తా ప్రభ ప్రతినిధి)**హెల్మెట్ వాడకుండా వాహనాలు నడుపుతున్న ద్విచక్ర వాహనాల చోదకులపై వెస్ట్ జోన్



పోలీసులు ముప్పేట దండయాత్ర ప్రకటించారు. హెల్మెట్ విషయంలో కోర్టు వారు సైతం పోలీసులు అధికారులకు మొట్టికాయలు వేయడం వల్ల ఈ విషయాన్ని పోలీసులు సీరియస్ గా తీసుకొన్నారు. అందుకే పాత చలానా బకాయిలు,కొత్తగా వేసున్న జరిమానాలు చెల్లిస్తేగాని వాహనాలను పోలీసులు వదలడంలేదు. ఓ వైపు ట్రాఫిక్ పోలీసులు, మరోవైపు శాంతిభద్రతల విభాగం పోలీసులు హెల్మెట్ లేనివారిని వెంటాడి వెంటాడి మరీ జరిమానా విధించి ముక్కుపిండి వసూలు చేస్తున్నారు. నిన్నా మొన్నా భవానీ దీక్షలు విరమణ విధుల్లో క్షణం తీరిక లేకుండా,కంటిపై కునుకులేకుండా 24 గంటలు పనిచేసిన పోలీసులు ఇప్పుడు హెల్మెట్ లేకుంటే వాహనాలు నడిపే వారిపై దండయాత్ర మొదలెట్టారు. కొత్తపేట నెహ్రూ బొమ్మ సెంటర్లో గురువారం సాయంత్రం వెస్ట్ జోన్ పోలీసులు మూకుమ్మడిగా ద్విచక్ర వాహనాల వెంట పడ్డారు. హెల్మెట్, డ్రైవింగ్ లైసెన్స్, సి బుక్,తదితర అంశాలపై వాహనాలు చోదకులకు జరిమానా లు విధించారు. ఈ కార్యక్రమం వెస్ట్ జోన్ ఏ సి పి దుర్గారావు ఆధ్వర్యంలో నిర్వహించగా కొత్తపేట సి ఐ కొండలరావు, పలువురు ఎస్ ఐ లు,సిబ్బంది పాల్గొన్నారు.

## భవాని దీక్ష విరమణ ఏర్పాట్లలో విఎంసి సిబ్బందిని అభినందించిన కమిషనర్

### విజయవంతంగా ముగిసిన భవాని దీక్ష విరమణలు

**విజయవాడ పశ్చిమ డిసెంబర్ 26 :(వార్తా ప్రభ ప్రతినిధి)** ఎన్టీఆర్ జిల్లా కలెక్టర్ లక్ష్మి షా ఆదేశాల మేరకు భవాని దీక్షల విరమణ కొరకు విజయవాడ నగరపాలక సంస్థ ఏర్పాటు చేసిన ఏర్పాట్లను విఎంసి సిబ్బంది సక్రమంగా చేస్తూ పనులు నిర్విరామంగా నిర్వహిస్తూ భవాని దీక్ష విరమణలు విజయవంతం చేసినందుకు గురువారం నాడు విజయవాడ నగరపాలక సంస్థ కమిషనర్ ధ్యానచంద్ర వి ఎం సి సిబ్బందిని అభినందించారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ పోలీస్, ఎండోమెంట్స్, రెవెన్యూ, హెల్త్, ఫైర్, ఏపీసీపీడీసీఎల్, ఐసిడిఎస్ తదితర వివిధ శాఖల సౌజన్యంతో జరిగిన భవాని దీక్ష విరమణలు విజయవంతంగా జరిగిందని తెలిపారు. విజయవాడ నగరపాలక సంస్థ వారి డ్రోన్లతో ప్రత్యేకంగా పారిశుధ్య నిర్వహణ చేశారని లైవ్ స్ట్రీమింగ్ ద్వారా ఎప్పటికప్పుడు కంట్రోల్ రూమ్ నుండి అధికారులు పర్యవేక్షించి పారిశుధ్య నిర్వహణలో ఎటువంటి లోపం గమనించిన అధికారులు వెంటనే సిబ్బందిని వైర్లెస్ సెట్ లో అప్రమత్తం చేసి పారిశుధ్య నిర్వహణ లో ఎటువంటి లోపం లేకుండా చేశారని తెలిపారు. ఇప్పటివరకు దాదాపు పది లక్షల వాటర్ బాటిల్ లను 6,50,000 వాటర్ ప్యాకెట్లను భవాని భక్తులకు పంపిణీ చేశారని, 200 తాత్కాలిక మరుగుదొడ్లను 15 ప్రాంతాలలో అమర్చి నిత్యం పరిశుభ్రపరుస్తూ, వాడుక నీటిలోనూ భక్తులకు ఎటువంటి అసౌకర్యం కలగకుండా నగరపాలక సంస్థ ప్రధాన కార్యాలయంలో కూడా కమాండ్ కంట్రోల్ రూమ్ లో ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన కంట్రోల్ రూమ్ సిబ్బంది ఎప్పటికప్పుడు పాయింట్ లలో గల నివేదికను తీసుకుంటూ నిత్యం టాంకర్లతో డ్రమ్ములను నింపి, 300 ఇంజనీరింగ్ సిబ్బంది విధుల్లో నిమగ్నమై నిత్యం భవాని భక్తులకు త్రాగునీటి సరఫరా,





తాత్కాలిక మరుగుదొడ్ల నిర్వహణలో ఎటువంటి అంతరాయం లేకుండా 24 గంటలు పని చేశారని తెలిపారు. పారిశుధ్య నిర్వహణ కోసం వచ్చిన 1400 పారిశుధ్య కార్మికులు నిత్యం పనిచేస్తూ అహర్నిశలు శ్రమించారని, వారిని 104 సిబ్బంది పర్యవేక్షించారని , కన్వేయర్ బెల్ట్ ద్వారా ఎప్పటికప్పుడు భవానీ దుస్తులను తీసివేయటమే కాకుండా వాటిని ఎక్సల్ ప్లాంట్ కు తరలించాలని. భవాని దీక్ష విరమణ వస్త్రాలు వ్యర్థాలను సేకరించాలని, పొడి చెత్త 750 టన్నుల వ్యర్థాలను సేకరించారని, వాటిని ఎప్పటికప్పుడు ఎక్సెల్ ప్లాంట్ కి తరలించాలని తెలిపారు. భవాని భక్తుల కోసం ఉచితంగా ఆరు సామాన్లు మరియు చెప్పులు భద్రపరచు క్లోక్ రూములను ఏర్పాటు చేయడమే కాకుండా భక్తులకు తెలియపరచుటకు పబ్లిక్ అడ్రెస్సింగ్ సిస్టం మైకుల ద్వారా ఉచిత క్లోక్ రూమ్లు ఎక్కడెక్కడ ఉన్నాయి వాటికి ఎటువంటి రుసుము చెల్లించాల్సిన అవసరం లేదని ప్రతి అరగంటకి ప్రచారం చేసి భక్తులకు తెలియపరిచారని తెలిపారు. భవాని దీక్ష విరమణ కోసం వచ్చే భక్తులకు దోమల ద్వారా జంతువుల ద్వారా ఎటువంటి అసౌకర్యం కలగకుండా చూసుకునేందుకు వెటర్నరీ, మలేరియా విభాగం నిరంతరం పర్యవేక్షిస్తూ ఎమ్ ఎల్ ఆయిల్ స్ప్రే, ఫాగింగ్ ఎప్పటికప్పుడు చేసుకుంటూ భవాని భక్తులు ప్రశాంతంగా వారి దీక్ష విరమణ చేసుకునేందుకు చర్యలు తీసుకున్నారని తెలిపారు. వాస్తవంగా భవానీ దీక్ష విరమణలు డిసెంబర్ 21 నుండి 25 వరకు ఉన్నప్పటికీ ఒకరోజు ముందు ఒకరోజు తర్వాత కూడా నగరపాలక సంస్థ విధులు నిర్వహిస్తూ దీక్ష విరమణలు విజయవంతంగా చేసినందుకు విజయవాడ నగరపాలక సిబ్బంది అందర్నీ కమిషనర్ అభినందించారు.

## వంగవీటి రంగాన్న 36వ వర్థంతి సందర్భంగా ఎమ్మెల్యే దామచర్ల తో కలిసి పాల్గొన్న ఆకుపాటి





**కనిగిరి డిసెంబర్ 26 వార్తా ప్రభ ప్రతినిధి** రాష్ట్ర రాజకీయాల్లో కాపు సామాజిక వర్గంలో బలమైన నేతగా, రాష్ట్ర రాజకీయాలను ప్రభావితం చేయగలిగిన సమర్థత గల వంగవీటి మోహన రంగా చరిత్ర సువర్ణ అక్షరాలతో లిఖించదగ్గదని ఒంగోలు శాసనసభ్యులు దామచర్ల జనార్ధన్ రావు, ప్రకాశం జిల్లా ఎంపీటీసీల సంఘం అధ్యక్షులు డాక్టర్ ఆకుపాటి వెంకటేష్, కాపు నాయకులు కొక్కిరాల సంజయ్, బందారు మదన్ లు అన్నారు. వంగవీటి మోహనరంగా 36వ వర్ధంతి సందర్భంగా జిల్లా కేంద్రం ఒంగోలులో వంగవీటి విగ్రహానికి పూలమాలలు వేసి వారు ఘన నివాళులు అర్పించారు. అనంతరం వారు మాట్లాడుతూ 1985 లో కాంగ్రెస్ పార్టీ తరపున విజయవాడ తూర్పు నుంచి శాసనసభ్యుడుగా ఎన్నికైన వంగవీటి మోహనరంగా విజయవాడ రాజకీయాల్లో , పేద ప్రజల గుండెల్లో మహా నేతగా నిలిచిపోయాడని వారన్నారు. నేడు రాష్ట్రవ్యాప్తంగా ఆయన వర్ధంతి కార్యక్రమాలు జరగడమే అందుకు ఉదాహరణ అని అన్నారు. ఈ సందర్భంగా భారీ అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ప్రకాశం జిల్లాలోని పలువురు టిడిపి నాయకులు జనసేన బిజెపి నాయకులు మరియు కాపు నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## నేటి నుంచి స్వయం ఉపాధి శిక్షణకు దరఖాస్తుల స్వీకరణ

**ఇబ్రహీంపట్నం డిసెంబర్ 26(వార్తా ప్రభ ప్రతినిధి):–** శిక్షణతో కూడిన స్వయం ఉపాధి కోసం ఈనెల 27 నుంచి కొండపల్లి పురపాలక సంఘం కార్యాలయంలో దరఖాస్తులు స్వీకరించనున్నట్లు పురపాలక కమిషనర్ రమ్య కీర్తన గురువారం ప్రకటనలో తెలిపారు. ముఖ్యమంత్రి చంద్రబాబు 2047 విజన్ యాక్షన్ ప్లాన్ ప్రకారం మెప్మా ఆధ్వర్యంలో ప్రతి ఒక్కరికి జీవనోపాధి కల్పించాల్సి ఉందన్నారు. బ్యూటీషియన్, బార్బర్, కార్పెంటర్, ఎలక్ట్రీషియన్, ప్లంబర్, టీవీ మెకానిక్ ల కోసం అర్హులైనవారి నుంచి దరఖాస్తులు స్వీకరించి శిక్షణ ఇవ్వనున్నట్లు చెప్పారు. ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలని సూచించారు. వివరాలకు 7901610197, 7901610174, 9154818200 నెంబర్లలో సంప్రదించాలని కోరారు.

## ప్రజల గుండెల్లో చిరస్మరణీయం వంగవీటి మోహన రంగా

### కొండపల్లిలో కూటమి ఆధ్వర్యంలో రంగా వర్ధంతి



**ఇబ్రహీంపట్నం, డిసెంబర్ 26 (వార్తా ప్రభ ప్రతినిధి):–** వంగవీటి మోహన రంగా ఒక వ్యక్తిగా కాకుండా మహాశక్తిగా ఎప్పటికీ ప్రజల గుండెల్లో చెరగని ముద్ర వేసుకున్నారని జనసేన పార్టీ నియోజకవర్గ ఇన్ చార్జి అక్కల గాంధీ కొనియాడారు. మాజీ ఎమ్మెల్యే వంగవీటి మోహన రంగా వర్ధంతి సందర్భంగా కొండపల్లి బీ.కాలనీ, రైల్వే స్టేషన్ సెంటర్ లో ఆయన విగ్రహాలకు గురువారం పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రంగా పేరే ఒక ప్రభంజనం అన్నారు. పేదల పక్షాన ఆయన పోరాడి ప్రాణాలర్పించారన్నారు. రంగా ఆశయ సాధనకు ప్రతిఒక్కరూ కృషి చేయాలని కోరారు. కార్యక్రమంలో టీడీపీ పట్టణ అధ్యక్షుడు చుట్టుకుదురు శ్రీనివాసరావు, జనసేన పార్టీ పట్టణ అధ్యక్షుడు చెరుకుమల్లి సురేష్, బీజేపీ మహిళా మోర్చా నాయకురాలు తమ్మినేని మాధురి తదితరులు పాల్గొన్నారు.

## చిరస్మరణీయులు కోమటి, వంగవీటి

**ఇబ్రహీంపట్నం, డిసెంబర్ 26 (వార్తా ప్రభ ప్రతినిధి):–** మాజీ ఎమ్మెల్యేలు కోమటి భాస్కరరావు 30వ వర్ధంతి, వంగవీటి మోహన రంగా 36వ వర్ధంతి కార్యక్రమాలను కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో గురువారం కొండపల్లిలో నిర్వహించారు. జడ్పీ బాలికల హై స్కూల్ లో కోమటి విగ్రహానికి, రైల్వే స్టేషన్ సెంటర్ లో వంగవీటి విగ్రహానికి కాంగ్రెస్ పార్టీ ఎన్టీఆర్ జిల్లా అధ్యక్షుడు బొర్రా కిరణ్, నాయకులు పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కోమటి భాస్కరరావు నాడు ప్రభుత్వంతో పోరాడి జడ్పీ బాలికల హై స్కూల్ ను వేరుగా ఏర్పాటు చేయించారని గుర్తు చేయించారు. కాంగ్రెస్ పార్టీకి ఆయన ఆదర్శప్రాయుడన్నారు. కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యేగా కార్మిక నాయకుడిగా ప్రజల మధ్యే ఉంటూ ప్రజల కోసం పోరాడి ప్రాణాలర్పించిన మహా నాయకుడు వంగవీటి మోహన రంగా అని కొనియాడారు ఆయన మరణం రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీని అధికారంలోకి తీసుకువచ్చిందని చెప్పారు. కార్యక్రమాల్లో పీసీసీ మాజీ ప్రధాన కార్యదర్శి పోతురాజు ఏసుదాసు, కోమటి మనుమడు అప్పసాని సందీప్, చిలుకూరు సర్పంచ్ గొంది సురేష్, చెరుకూరి హరికృష్ణ, మాజీ పంచాయతీ సభ్యులు అక్కల నాగేంద్రప్రసాద్, చెరుకు ఆనందరావు, రాగాల రాము, పిల్లలమర్రి కుమార్, నాయకులు దార్ల నరసింహారావు, అజయ్, యలమంచిలి కోటేశ్వర రావు తదితరులు పాల్గొన్నారు.



# అధికంగా ఎరువులు వాడితే అనర్థాలు ఎక్కువ



**కలువాయి డిసెంబర్ 26 (వార్తాప్రభ)** శ్రీ పొట్టి శ్రీరాములు నెల్లూరు జిల్లా కలువాయి మండలం లోని అన్ని ఎరువుల షాప్ లను మండల వ్యవసాయ శాఖఅధికారి వి.ప్రతాప్ తనిఖీ చేశారు.అనంతరం ఆయన మాట్లాడుతూ మండలంలో సాగులో ఉన్నటువంటి మెట్ట పైర్లు మినుము 600 ఎకరాలు అలసంద 620 ఎకరాలు కంది 250 ఎకరాలు పచ్చశనగ 350 ఎకరాలు పొగాకు 150 ఎకరాలు సాగు చేయడం జరిగిందని అదేవిధంగా 10 మరియు 15 రోజుల నుండి వరి నాట్లు జరుగు చున్నవి సోమశిల జలాశయంలో నీరు పుష్కలంగా ఉండటం వలన వరి 100 శాతం సాగులోకి వచ్చిందని తెలిపారు.అదే విధంగా కలువాయి మరియు బద్దేవోలు గ్రామాలలో 500 ఎకరాల మేర వరి డ్రమ్ సీడర్ తో సాగు చెయ్యడం జరుగుతుందని తెలిపారు. యూరియా కొరత ఉందని రైతు సోదరులు అడుగుతున్నారు.కానీ యూరియా కొరత లేదు కావున రైతులు ముందుగానే తెలుసుకొని ఇంట్లోపెట్టుకోవాల్సిన పని లేదని యూరియా కూడా ఎక్కువ రోజులు ఉంటే కరిగిపోయి నీళ్ల మాదిరిగా అయిపోయి వేస్ట్ అయిపోతుందని తెలిపారు. ప్రతి ఒక్క ఎరువుల షాపుకి వ్యవసాయ సహాయకుల్ని అగ్రికల్చర్ అసిస్టెంట్ ప్రతి షాప్ దగ్గర పెట్టి ఎమ్మార్పీ రేటుకి అందిస్తున్నామని రైతు సోదరులు ఎటువంటి ఆందోళన చెందవలసిన పనిలేదని ఇంకొక 15 రోజులు కానీ గడిచినట్లయితే ఈ పది రోజులకి 15 రోజులకు మీరు కోట వేసుకోగలరని కొంతమంది రైతు సోదరులు వారి బంధువులకు ఇతర ప్రాంతాలకు సరఫరా చేయడం జరుగుతుందని అన్నారు.మీకు కావలసిన దాని కన్న ఎక్కవ మోతాదులో ఎరువులు వాడినట్లు ఐతే తెగుళ్ల పురుగు ఎక్కువ అయ్యి ఎక్కువ గా పిచికారి ముందులు ఎక్కువ వాడవలసి ఉంటుంది.కాబట్టి రైతులు మనకి ఆర్ఎన్ఆర్ మరియు కెఎన్ఎం రకమునకు అవసరమైన తక్కువ మోతాదులో వేసుకోవాలని తెలిపారు. రైతులకు యూరియా సరఫరా లో ఇబ్బంది కలిగినట్లయితే టోల్ ఫ్రీ నెంబర్ లకు 833105728 8331057184 8331057204 8331057258 8331057181 అనే టోల్ ఫ్రీ నెంబర్లకు కాల్ చేసినట్లైతే వారు మీకు సమాచారం పూర్తిగా తెలియజేయగలరని తెలిపారు.



## 45వ,డివిజన్,సుబ్బరాజు భవన్ వద్ద వైభవంగా భారత కమ్యూనిస్టు పార్టీ శత వార్షికోత్సవాలు



**విజయవాడ పశ్చిమ డిసెంబర్ 26 :(వార్తా ప్రభ ప్రతినిధి)**భారత కమ్యూనిస్టు పార్టీ శత జయంతి వేడుకలు సందర్భంగా 45 వ,డివిజన్ సుబ్బ రాజు భవన్ వద్ద సీపీఐ నగర కార్యదర్శి వర్గ సభ్యులు పంచదార్ల దుర్గాంబ జెండా ఆవిష్కరణ చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లడుతూ ఈ దేశానికి స్వేచ్ఛా, సంపూర్ణ స్వతంత్రాలు కావాలని బ్రిటిష్ సామ్రాజ్య వాదులపై పోరాటం చేసి దేశ స్వాతంత్రం కోసం పోరాడిన భారత కమ్యూనిస్టు పార్టీ 99 సంవత్సరాలు పూర్తి చేసుకుని 100 సంవత్సరంలో అడుగుపెడుతున్నందుకు తమకు ఎంతో గర్వకారణంగాఉందని అన్నారు. ఈ నేపథ్యంలో పార్టీ దేశవ్యాప్తంగా శత వార్షికోత్సవానికి శ్రీకారం చుట్టిందన్నారు.దేశానికి స్వాతంత్ర్యంతో వచ్చిన తర్వాత కూడా అనేక ఉద్యమాలకు నాయకత్వం వహించి వివిధ ప్రాంతాల్లో అణగారిని వర్గాలకు అండగా ఉంటూ భూమి కోసం... భుక్తి కోసం.. పేద ప్రజల విముక్తి కోసం...అనేక ఉద్యమాలు చేసి లక్షల ఎకరాల భూమిని పంపిణీ చేసిన చరిత్ర సీపీఐ కి ఉందన్నారు. ప్రత్యేకంగా తెలుగు గడ్డపై తెలంగాణ సాయుధ పోరాటం ద్వారా'బాంచన్ నీ కాలు మొక్కుతా.. అనే లక్షలాది మంది పీడిత ప్రజలకు విముక్తి కలిగించిందన్నారు. ఆ పోరాటంలో 4,000 మంది తమ ప్రాణాలను అర్పించారని చెప్పారు. భారతదేశంలో, తెలుగు రాష్ట్రాలలో కమ్యూనిస్టు పార్టీకి ఘనమైన చరిత్ర ఉందన్నారు. ఈ తరుణంలో రాబోయే కాలంలో దేశంలోని సహజ వనరులను కార్పొరేట్ శక్తులకి అమ్మేస్తున్న బీజేపీ విధానాల్ని నిరసిస్తూ దేశ సంపదని పరిరక్షించుకునేందుకు కమ్యూనిస్టు పార్టీ ప్రజల పక్షాన భవిష్యత్ ఉద్యమానికి శ్రీకారం చుడుతుందన్నారు. చరిత్రలో అనేకమంది పేద ప్రజలకి తన సహాయాన్ని అందించిన కమ్యూనిస్టు పార్టీ రాబోయే కాలంలో పార్లమెంటు,అసెంబ్లీలో ప్రజల పక్షాన కూడా నిలబడి పోరాటం చేసే అవసరం ఉందన్నారు.ఈ కార్యక్రమంలో డివిజన్ సహాయ కార్యదర్శు లు యర్రసాని జోసఫ్, అంజురి సూరిబాబు,42 వ డివిజన్ కార్యదర్శి టి.పూర్ణయ్య, స్థానిక నాయకులు బాపనపల్లి ఆంజనేయులు,బి.రవి, ఏ వి రంగారావు,కొత్తపల్లి పిచ్చయ్య,దోమతోటి రాంబాబు, డి.రంగారావు, నారిండి కిషోర్,పి. విజయ్,ఆర్వవన్,అభి, దేవిన నాగానంద్, దేవరాజ్, సుధాకర్ తదితరులు పాల్గొన్నారు.

## సమాచార హక్కు చట్టం సామాన్యుడి చేతిలో వజ్రాయుధం

### సమాచార హక్కు చట్టం సాధన కమిటీ రాష్ట్ర కార్యనిర్వాహక అధ్యక్షులుగా చింతల రాఘవేందర్ ముదిరాజ్ ఏకగ్రీవంగా ఎన్నిక

**హైదరాబాద్, డిసెంబర్ 26 (వార్తా ప్రభ ప్రతినిధి)**సమాచార హక్కు చట్టం సాధన కమిటీ రాష్ట్ర కార్యనిర్వాహక అధ్యక్షులుగా చింతల రాఘవేందర్ ముదిరాజ్ ను నియమిస్తున్నట్లు సమాచార హక్కు చట్టం సాధన కమిటి జాతీయ వ్యవస్థాపక అధ్యక్షులు డాక్టర్.చంటి ముదిరాజ్ మరియు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మల్లం వెంకటేశం నియామక పత్రాన్ని అందజేశారు.ఈ సందర్భంగా వ్యవస్థాపక జాతీయ అధ్యక్షులు డాక్టర్.చంటి ముదిరాజ్ మాట్లాడుతూ సమాచార హక్కు చట్టం 2005 ప్రతి ప్రభుత్వ కార్యాలయంలో పకడ్బందీగా అమలు చేయాలని, ఆర్టిఐ బోర్డులు ఏర్పాటు చేయాలన్నారు. ప్రజలుకోరిన సమాచారాన్ని 30 రోజుల్లోపు ఇవ్వాలని, వ్యక్తిగత స్వేచ్ఛకు భంగం కలిగినప్పుడు, ప్రాణహాని ఉన్నప్పుడు కేవలం 48 గంటలలో సమాచారం అధికారులు ఇవ్వాలని అన్నారు.సమాచార హక్కు చట్టం ప్రజల చేతిలో బ్రహ్మాస్త్రం అని ప్రజలతోపాటు అధికారులు కూడా ఈ చట్టాన్ని సద్వినియోగం చేసుకొని గ్రామ పంచాయతి నుండి మొదలుకొని పార్లమెంటు వరకు అన్ని ప్రభుత్వ కార్యాలయాల్లో దరఖాస్తు చేసుకొని 30 రోజుల్లో సమాచారం తీసుకోవచ్చని అన్నారు. ఈ చట్టాన్ని ప్రజా ప్రయోజనాల నిమిత్తం సద్వినియోగం చేసుకోవాలని దుర్వినియోగం చేయకూడదని అవసరమైన సమాచారం మేరకే ప్రభుత్వ కార్యాలయాల్లో సమాచారం తీసుకోవాలని సూచించారు. రాష్ట్ర కార్యానిర్వాహక అధ్యక్షులుగా ఎన్నికైన చింతల రాఘవేందర్ ముదిరాజ్ మాట్లాడుతూ సమాచార హక్కు చట్టం 2005 ప్రకారం గ్రామ పంచాయతీలు మొదలుకొని పార్లమెంటు వరకు అన్ని ప్రభుత్వ కార్యాలయాలు ప్రతి పౌరుడు దరఖాస్తు చేసుకొని తనిఖీ చేయవచ్చన్నారు. ప్రభుత్వ కార్యాలయాలకు వెన్నెముక అయిన సమాచార హక్కు చట్టం 2005 కు సంబందించిన 4 (1) బి సంబంధించిన 17 అంశాల సమాచారం, రిజిస్టర్ 1, రిజిస్టర్ 2 న గల కాపీలను ఉచితంగా, స్వచ్ఛందంగా ప్రజలకు కోరినప్పుడు అధికారులు ఇవ్వాలని అన్నారు.మూడో వ్యక్తి సమాచారం విషయంలో ప్రజా ప్రయోజనాలకు ఉపయోగపడే సమాచారం అయితే సెక్షన్ 11 (1) ప్రకారంగా దరఖాస్తుదారునికి అధికారులు సమాచారం ఇవ్వాలన్నారు. సమాచారం ఇవ్వని అధికారులకు కనిష్టంగా 250 నుండి గరిష్టంగా 25 వేల వరకు జరిమానాలు సమాచార హక్కు చట్టం రాష్ట్ర కమిషనర్ విధిస్తారు అని అన్నారు.సమాచార హక్కు చట్టం 2005 ప్రకారం సిబిఐ, సిఐడి, కోర్టు జడ్జిమెంట్, దేశ భద్రత సమాచారం, పోలీస్ స్టేషన్ భద్రత, ఆయుధాల సమాచారాన్ని మినహాయించబడిందన్నారు. ప్రతి ఒక్కరు ఈ చట్టాన్ని సద్వినియోగం చేసుకొని ప్రభుత్వ కార్యాలయాల్లో జరుగుతున్న అవినీతిని బయటకు తీయాలన్నారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ మహిళ రాష్ట్ర అధ్యక్షురాలు సూర స్రవంతి,తెలంగాణ మహిళా కార్యనిర్వహక అధ్యక్షురాలు జి.ప్రియ రెడ్డి,రాష్ట్ర సంయుక్త కార్యదర్శి బత్తుల మహేష్ గౌడ్,గ్రేటర్ హైదరాబాద్ అధికార ప్రతినిధి రాసునూరి లక్ష్మణ్ ,రంగారెడ్డి జిల్లా ఉపాధ్యక్షులు ముచ్చర్ల మల్లేష్, రంగారెడ్డి జిల్లా కార్యదర్శి మాదగోని సత్యం తదితరులు పాల్గొన్నారు.






## గోపికా గీతం (తిరుప్పావై) ధనుర్మాస స్నాన, వ్రత సంకీర్తనం పదకొండవ పాశురం:



"కట్రుక్క ఱ వైక్కణంగళ్ పలక అన్దు
శట్రార్ తి అలళియచ్చెన్రు శెరుచ్చెయ్యుమ్
కుట్రమొన్రిల్లాద కోవలర్తమ్ పొర్కొడియే
పుట్రరవల్ గుల్ పునమయిలే పోదరాయ్
శుట్రత్తుతోళిమా రెల్లారుమ్ వన్దునిన్
ముట్రమ్ పుహున్దు ముగిల్వణ్ణన్ పేర్పాడ
శిట్రాదే పేశాదే శెల్వప్పెణ్ణాట్టి ! నీ
ఎట్రుక్కు రంగమ్ పొరుళేలో రెమ్బావాయ్."

**వివరణ:**ఓ యాదు వదనా! నీవు యాదవ వంశానికి శోభని తీసుకువచ్చిన ఒక సువర్ణలత వంటివి.నీవు జన్మించిన యాదవ కులం పశు సంపదలో పరిపూర్ణమైనదై, శత్రువుల్ని ఎదుర్కొని గర్వరహితంగా ఉన్నది. నీ అందం, నీ లావణ్యం, నీ గుణాలు అద్వితీయమైనవి. నీ స్వరూప స్వభావాలు యాదవ వంశానికే కాదు, ప్రపంచానికీ మహిమను తెచ్చాయి.నీ దివ్య నడక నెమలిని పోలి, నీ శరీర నిర్మాణం సర్వ గుణ సమృద్ధిగా ఉంది.నీ అవయవాల అందం కాళీయనాగు పడగలాగే చక్కగా కనిపిస్తుంది.ఇలాంటి నీవు, మేము నీ బంధువులం అన్న స్పృహ నీవు కలిగి ఉండాల్సింది.మేము నీ ఇంటివాకిట ఆ నల్లనయ్యగు శ్రీకృష్ణుని గుణగణాలను గానం చేస్తూ, నీ కోసం వేచి ఉన్నాం.కానీ నీవు ఇంకా నిద్రలో ఉండడం, కదలకుండా ఉండడం ఏమిటి?ఓ యాదవ శోభినీ!ఇకనైనా మేల్కొని స్నానం చేసి, మాతో చేరి ఆ శ్రీకృష్ణుని స్తుతి చేయి.ఆ మహిమను అనుభవించేందుకు మేమందరం నీతో కలిసి పాడుకుందాం.

**సందేశం:**ఈ పాశురం భక్తులను ఆధ్యాత్మిక జాగృతికి పిలుస్తుంది. 1. ప్రత్యేకమైన గుణాలు, నిష్కలంకమైన జీవన విధానం భగవంతుని అనుగ్రహానికి పునాది. 2. సమాజంలో ఉన్న ప్రతి వ్యక్తి, సామూహిక భక్తి భావానికి ప్రతిబింబంగా ఉండాలి. 3. శ్రీకృష్ణుని గుణ గానం చేయడం ద్వారా, మన ఆధ్యాత్మిక జీవనంలో శోభను పొందగలము.ఓ యాదవ గోపికలారా! రండి, మనం కలిసి ఆ దైవ గుణాలను పాడి పరమానందాన్ని పొందుదాం!మరో ఆలస్యం చేయకుండా మనమందరం ఆయన సేవలో పాల్గొనాలి!

**ఆండాళ్ తిరువడిగలే శరణం**

**రచయిత – వై.ఎస్. యాదవ్, చైర్మన్, జై యాదవ్ జై మాధవ్ ట్రస్ట్.**

## రంగా విగ్రహానికి పూల మాల నివాళులు అర్పించిన వైసిపి సీనియర్ నేత పోతిన మహేష్

◆ వంగవీటి రాధా పై సంచలన వ్యాఖ్యలు చేసిన వైసిపి సీనియర్ నేత పోతిన మహేష్ ◆ భవిష్యత్తు తరాలకు స్ఫూర్తి, నమ్మిన పేద ప్రజల జీవితాల కోసం నిలబడ్డ గొప్ప వ్యక్తి వంగవీటి రంగా ◆ వంగవీటి మోహన రంగా మాకు ఎప్పటికీ స్ఫూర్తి ◆ ఆశయాల కోసం ఎలా నిలబడాలో తెలిపిన వ్యక్తి రంగా



**విజయవాడ పశ్చిమ డిసెంబర్ 26 :(వార్తా ప్రభ ప్రతినిధి)** వంగవీటి రంగా అందరి వాడు. కాని సమాజంలో ఒక వర్గం నేత అని చిత్రీకరించడం వెనుక రాజకీయ కుట్ర ఉందిలిరంగా ఉద్యమ వారసులుగా మేము అనేక పోరాటాలు చేశామని వైసీపీ సీనియర్ నాయకుడు పోతిన వెంకట మహేష్ అన్నారు. వంగవీటి రంగా ఆశయాలను తీసుకెళ్లాల్సిన వ్యక్తులు కుటుంబ వారసులుగానే మిగిలిపోతున్నారు. కాపు రిజర్వేషన్ల పైన రంగా కుమారుడు రాధా ఒక్క మాట మాట్లాడలేదని ఆరోపించారు.విగ్రహావిష్కరణ లు చేస్తూ నేనే వారసుడని రాధా చెప్పుకుంటున్నారు..కాని రంగా ఆశయాల కోసం ఎక్కడా నిలబడని వ్యక్తి రాధా అని పోతిన ధ్వజమెత్తారు.రంగా కొడుకు రాధా ఆలోచన అర్థం కావడం లేదు. కాపు సామాజిక వర్గ నేతలను అణగదొక్కుతున్నా వంగవీటి రాధా ఎప్పుడు బయటకు రాలేదు. అయినా రాధాను అన్ని వర్గాలు అభిమానిస్తూనే ఉన్నాయనిప్రజా సమస్యలపై, కాపు సామాజిక వర్గ సమస్యలపై రాధా మాట్లాడకపోవడం నాకు బాధేస్తుందని పోతిన ఆవేదన వ్యక్తంచేశారు.ఎన్నికల్లో మాత్రమే రాధా బయటకు వస్తున్నారు. మిగతా అంశాల్లో బయటకు రాకపోవడం రంగా వారసులమైన మాలాంటి వాళ్లకు బాధేస్తుందని రంగా పేరు జిల్లాకు పెట్టాలని రాధా ఎక్కడా మాట్లాడడం లేదు ఎందుకన్నారు.వైట్ కాలర్ నేరస్తులు, పెత్తందారుల కు రాధా మేలు చేసినవి అనేకం ఉన్నాయనిరాధా పదవి గురించి మాట్లాడడం కాదు... రంగా ఆశయాల సాధన కోసం నడుం బిగించాలి. అధికారంలో ఉన్నప్పుడైనా మాట్లాడకుంటే ఎలా అంటూ ప్రశ్నించారు.మాకు పదవుల మీద వ్యామోహం లేదు. సీటు రాకపోయినా పోరాటం చేస్తున్నాం. బిసి వర్గాల భవిష్యత్తును కాలరాసే వ్యక్తులతో రాధా చేతులు కలపడం దురదృష్టకరమని పోతిన అన్నారు

## ఘనంగా సిపిఐ శత వార్షికోత్సవ వేడుకలు...

**రాజాం,డిసెంబర్ 26 (వార్తా ప్రభ ప్రతినిధి)** నియోజకవర్గ సిపిఐ పార్టీ ఆధ్వర్యంలో గురువారం రాజాం మార్కెట్ రోడ్ లో సిపిఐ శత వార్షికోత్సవాల్లో భాగంగా అరుణ పతాకాన్ని సిపిఐ పార్టీ రాజాం నియోజవర్గ కార్యదర్శి ఉల్లాకుల నీలకంతేశ్వర యాదవ్ ఎగురవేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ భారత స్వాతంత్ర సాధనలో సిపిఐ అగ్రగామిగా నిలిచిందని, దున్నేవానికి భూమి దక్కాలంటూ ఉద్యమం చేసిందని, భూ సంస్కరణల చట్టం కోసం పోరాడి లక్షలాది ఎకరాలు భూ పంపిణీ చేసిందని అన్నారు. కార్మిక చట్టాలు, హక్కుల సాధనకు కనీస వేతనాల అమలకు సిపిఐ పోరాడిందని, కార్మిక, కర్షక, రైతాంగ, మహిళా, విద్యార్థి, యువజన హక్కుల సాధనకై సిపిఐ నిర్విరామంగా పోరాటం చేసిందని అన్నారు. భారత గడ్డపై ఎర్ర జెండాకు వందేళ్ళ చరిత్ర ఉందని, ప్రజా పోరాటాల కోసం సిపిఐ దశల వారి ఉద్యమాన్ని చేపట్టిందని అన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఐ నియోజవర్గ సహాయ కార్యదర్శి సింగారపు కనకరాజు , గంగరాజు, జామి అప్పారావు, యండమూరి కృష్ణ, తో పాటు పార్టీ సభ్యులు పాల్గొన్నారు



# చివరి గింజా కొనే వరకు అప్రమత్తంగా ఉండాలి

● ఎంఏవోలు, గ్రామ వ్యవసాయ సహాయకులు రైతులను చేయిపట్టి నడిపించాలి ● ధాన్యం కొనుగోలుకు సంబంధించిన ప్రతి అంశంపైనా అవగాహన కల్పించాలి ● నిర్లక్ష్యానికి తావులేకుండా సమన్వయ శాఖల అధికారులు పనిచేయాలి ● సమీక్షా సమావేశంలో జిల్లా కలెక్టర్ డా. జి.లక్ష్మీశ

**విజయవాడ,డిసెంబర్ 26 (వార్తాప్రభ) :** జిల్లాలో ఖరీఫ్ సీజన్‌కు సంబంధించి రైతు సేవా కేంద్రాల పరిధిలో ఇప్పటివరకు రూ. 178.39 కోట్ల విలువైన 77,440 మెట్రిక్ టన్నుల ధాన్యాన్ని 11,730 మంది రైతుల నుంచి కొనుగోలు చేయడం జరిగిందని.. ప్రక్రియ సజావుగా సాగుతున్నా, ఇప్పుడు చివరి మైలులో చివరి గింజ కొనుగోలు వరకు అత్యంత అప్రమత్తంగా ఉండాలని కలెక్టర్ డా. జి.లక్ష్మీశ అధికారులను ఆదేశించారు. గురువారం కలెక్టరేట్‌లో కలెక్టర్ లక్ష్మీశ.. ధాన్యం కొనుగోళ్లపై రెవెన్యూ పౌర సరఫరాలు, వ్యవసాయం, మార్కెటింగ్, సహకార తదితర శాఖల అధికారులతో సమీక్షా సమావేశం నిర్వహించారు. ఇప్పటి వరకు సేకరించిన ధాన్యం, రైతుల ఖాతాల్లో జమచేసిన సొమ్ము, గోనె సంచుల అందుబాటు, మిల్లులకు ధాన్యం రవాణా, వర్షాల నేపథ్యంలో తీసుకున్న ప్రత్యేక చర్యలు తదితరాలపై చర్చించారు. ఏ ఒక్క రైతుకూ ఎలాంటి ఇబ్బంది లేకుండా ఇకపైనా తీసుకోవాల్సిన చర్యలపై మార్గనిర్దేశం చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ రైతు హితమే లక్ష్యంగా సమన్వయ శాఖల అధికారులు అత్యంత పారదర్శకంగా, జవాబుదారీతనంతో నిర్లక్ష్యానికి తావులేకుండా సేవలందించాలని స్పష్టం చేశారు. కోతలు చివరి దశలో ఉన్నందున ఆయా రైతులతో క్షేత్రస్థాయిలో మండల వ్యవసాయ అధికారులు, గ్రామ వ్యవసాయ సహాయకులు ఎప్పటికప్పుడు మాట్లాడుతూ అవసరమైన సహాయ సహకారాలు అందించాలన్నారు.



పౌరసరఫరాల అధికారులు వివిధ శాఖల అధికారులను సమన్వయం చేసుకుంటూ పనిచేయాలన్నారు. తేమ శాతం, మద్దతు ధర, గన్నీలు, రవాణా సౌకర్యం.. ఇలా ప్రతి అంశాన్ని క్షుణ్ణంగా వివరించాలన్నారు. రాష్ట్ర ప్రభుత్వం రైతుల నుంచి ఐవీఆర్ఎస్ ద్వారా ఫీడ్‌బ్యాక్ తీసుకుంటోందని.. ధాన్యం కొనుగోలు ప్రక్రియపై సంతృప్తి విషయంలో జిల్లాను ముందు వరుసలో నిలిపేందుకు ప్రతి అధికారి, సిబ్బంది నిబద్ధతతో పనిచేయాలని సూచించారు. వాతావరణ పరిస్థితులను దృష్టిలో ఉంచుకొని అందుబాటులో ఉన్న టార్పాలిన్ల సంఖ్యను పెంచాలని కలెక్టర్ లక్ష్మీశ పేర్కొన్నారు.

**పక్కదారి పడితే సహించేది లేదు:** ప్రజా పంపిణీ వ్యవస్థ (పీడీఎస్)కు సంబంధించి ఒక్క బియ్యపు గింజ పక్కదారి పట్టినా సహించేది లేదని, పేదల బియ్యం పక్కదారి పట్టకుండా క్షేత్రస్థాయి అధికారులు విస్తృత తనిఖీలు చేపట్టాలని కలెక్టర్ ఆదేశించారు. అక్రమాలకు పాల్పడితే చట్టపరంగా కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. కస్టమ్ మిల్లిడ్ రైస్ (సీఎంఆర్) కలర్ పరీక్షలపై ప్రత్యేకంగా దృష్టిసారించాలని.. పరీక్ష ఫలితాలను డాక్యుమెంట్ చేయాలని ఆదేశించారు. తహశీల్దార్లు, పౌర సరఫరాల డిప్యూటీ తహశీల్దార్లు మిల్లులు, పీడీఎస్ దుకాణాలు, ఎండీయూ వాహనాలను ఎప్పటికప్పుడు తనిఖీ చేసి, నివేదికలు సమర్పించాలన్నారు. అవకతవకలకు పాల్పడిన వారిపై కేసులు నమోదుకు చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ప్రజల ఆహార భద్రత కల్పించడంలో అత్యంత కీలకమైన పౌర సరఫరాల వ్యవస్థలో ఏ చిన్న అవకతవకలకు ఆస్కారం లేకుండా అధికారులు పటిష్ట సమన్వయంతో పనిచేయాలని కలెక్టర్ లక్ష్మీశ స్పష్టం చేశారు. సమావేశంలో జాయింట్ కలెక్టర్ డా. నిధి మీనా, విజయవాడ ఆర్‌డీవో కావూరి చైతన్య, జిల్లా పౌర సరఫరాల మేనేజర్ ఎం.శ్రీనివాసు, డీఎస్‌వో ఎ.పాపారావు, జిల్లా వ్యవసాయ టెక్నికల్ అధికారి ఎం.స్వప్న, జిల్లా కోఆపరేటివ్ అధికారి ఎస్.శ్రీనివాసరెడ్డి, మార్కెటింగ్ ఏడీ కె.మంగమ్మ తదితరులు పాల్గొన్నారు.

# అల్పపీడనంతో.. అన్నదాతలు ఆందోళన



**కోడూరు,డిసెంబర్ 26 (వార్తాప్రభ) :** అల్పపీడనం ప్రభావంతో మూడు రోజుల నుంచి కురుస్తున్న ఓ మోస్తారు వర్షానికి కోడూరు మండలంలో వరిపంటకు నష్టం వాటిల్లుతుందని అన్నదాతలు ఆందోళన చెందుతున్నారు. వరి కోతలు కోసిన రైతులకు కంటిమీద కునుకు లేకుండా పోయింది. ఈ ఏడాది సుమారు మండల పరిధిలో 15వేల ఎకరాల్లో రైతులు వరిపంటను సాగు చేశారు. అకాల వర్షంతో పాటు చలి గాలుల తీవ్రత కూడా అధికంగా ఉంది. ప్రస్తుతం ఐదు వేల ఎకరాల్లో వరిపంట కోసి పనపై ఉంది. అపరా పంట కోసం చిమ్మిన మినుములు ఈ వర్షానికి పాడైపోతాయని అన్నదాతలు వాపోతున్నారు. పంట చేతికొచ్చే సమయానికి వర్షం కురుస్తుండడంతో అన్నదాతలు కన్నీరు మున్నీరవుతున్నారు.

# ఆంధ్ర ప్రదేశ్‌లోని కాకినాడ లో శాఖను తెరవనున్న యుటిఐ మ్యూచువల్ ఫండ్

**కాకినాడ/విజయవాడ, డిసెంబర్ 26 (వార్తాప్రభ) :** భారతదేశంలోని ప్రముఖ అసెట్ మేనేజ్‌మెంట్ సంస్థల్లో ఒకటైన యుటిఐ అసెట్ మేనేజ్‌మెంట్ కంపెనీ (యుటిఐ ఏఎంసి), ఆంధ్రప్రదేశ్‌లోని కాకినాడలో షాప్ నెం./డి నం 25-6-37, గ్రౌండ్ ఫ్లోర్, గంజాం వారి వీధి, కాకినాడ 533001 వద్ద తమ యు.ఎఫ్.సి.ని ప్రారంభించనున్నట్లు వెల్లడించింది. 26 డిసెంబర్ 2024న దక్షిణ, తూర్పు మరియు ఉత్తర భారతదేశం అంతటా 16 కొత్త యుటిఐ ఫైనాన్షియల్ సెంటర్‌లను (శాఖలు) ప్రారంభిస్తున్నట్లు కంపెనీ ప్రకటించింది. ఆర్థిక చేరికను ప్రోత్సహించడానికి మరియు మ్యూచువల్ ఫండ్ పెట్టుబడుల ద్వారా ప్రధాన స్రవంతి ఆర్థిక పర్యావరణ వ్యవస్థలోకి బి 30 నగరాల నుండి పెట్టుబడిదారులను తీసుకురావడానికి దేశవ్యాప్తంగా తమ పరిధిని విస్తరించాలని యుటిఐ లక్ష్యంగా పెట్టుకుంది. ఇమ్తైయాజుర్ రెహమాన్, ఎండి మరియు సీఈఓ మాట్లాడుతూ , "మేము వ్యూహాత్మకంగా యుటిఐ ఫైనాన్షియల్ సెంటర్‌లను ప్రారంభిస్తున్నాము, మా ఆఫరింగ్‌ల యొక్క పూర్తి శ్రేణిని వినియోగదారులకు చాలా దగ్గరగా అందుబాటులో ఉండేలా చూస్తాము. గత కొద్దికాలంగా మ్యూచువల్ ఫండ్ పెట్టుబడులలో వ్యక్తిగత పెట్టుబడిదారుల భాగస్వామ్యంలో పెరుగుదల, ముఖ్యంగా బి 30 నగరాల్లో, మా విస్తరణ చాలా ప్రోత్సాహకరంగా ఉంది. ఆర్థిక సేవలను సులభతరం చేయడం, అవగాహన కల్పించడం మరియు మ్యూచువల్ ఫండ్ పెట్టుబడులను అందరికీ అందుబాటులో ఉంచడం వంటి దీర్ఘకాలిక లక్ష్యాలకు అనుగుణముగా ఇవి ఉంటాయి" అని అన్నారు. యుటిఐ మ్యూచువల్ ఫండ్ తన పెట్టుబడిదారులను ఆర్థిక కేంద్రాలు (యు ఎఫ్ సి.లు), బిజినెస్ డెవలప్‌మెంట్ అసోసియేట్స్, మ్యూచువల్ ఫండ్ డిస్ట్రిబ్యూటర్స్ (ఎం. ఎఫ్.డిలు) మరియు బ్యాంకులతో వ్యూహాత్మక భాగస్వామ్యాలను కలిగి ఉన్న బలమైన పంపిణీ నెట్‌వర్క్ ద్వారా చేరుకోవడానికి అంకితం చేయబడింది.

# మాజీ ఎంపీ మందాడి అంజన్ కుమార్ యాదవ్ కి ఎమ్మెల్సీ ఇచ్చి మంత్రి పదవి ఇవ్వాలి

● డిమాండ్ చేసిన బీసీ ఐక్యవేదిక తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు భేరి రామచందర్ యాదవ్



**హైదరాబాద్, డిసెంబర్ 26 (వార్తాప్రభ) :** "చలో హైదరాబాద్ ఇంద్ర పార్క్" ధర్నా చౌక్ దగ్గర యాదవుల నిరాహార దీక్ష విజయవంతం చేయాలని భేరి రామచందర్ యాదవ్ పిలుపు. 28 శనివారం నాడు ఉదయం 10 గంటల నుండి నాలుగు గంటల వరకు జాతీయ అధ్యక్షులు మేకల రాములు యాదవ్ మరియు యాదవ్ హక్కుల తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు శెట్టి వంశీ మోహన్ యాదవ్ ఆధ్వర్యంలో యాదవుల నిరాహార దీక్ష విజయవంతం చేయాలని తెలంగాణ రాష్ట్రం నలుమూలల 33 జిల్లాల యాదవ సంఘాల అధ్యక్షులు కార్యదర్శులు ప్రజాప్రతినిధులు పెద్ద ఎత్తున వేలాదిగా యాదవులు తరలి వచ్చి యాదవ్ నిరాహార దీక్ష కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని భేరి పిలుపునిచ్చారు. కాంగ్రెస్ పార్టీ యాదవులకు సముచిత స్థానం కల్పించలేదని ఆవేదన వ్యక్తం చేశారు.కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం సీఎం రేవంత్ రెడ్డి కాంగ్రెస్ సీనియర్ నాయకులు మందాడి అంజన్ కుమార్ యాదవ్ కి ఎమ్మెల్సీ పదవి ఇచ్చి మంత్రి పదవి ఇవ్వాలని డిమాండ్ చేశారు.అదేవిధంగా కాంగ్రెస్ పార్టీ గెలవడానికి యాదవులు బీసీలు ఎంతో కృషి చేసిన వారికి నామినేట్ పదవులు ఇవ్వాలని డిమాండ్ చేశారు.కాంగ్రెస్ పార్టీని నమ్ముకుని ఎంతోమంది యాదవులు కాంగ్రెస్ పార్టీ గెలుపు కోసం కృషి చేసినారన్నారు. కాంగ్రెస్ పార్టీ లో యాదవులకు బీసీలకు సముచిత స్థానం కల్పించాలని డిమాండ్ చేస్తూ దామాషా పద్ధతిన రెండు మంత్రి పదవులు ఇవ్వాల్సి ఉందన్నారు. యాదవులకు కాంగ్రెస్ పార్టీ అధిష్టానము రాహుల్ గాంధీ , పార్టీ అధ్యక్షులు మల్లికార్జున్ గట్కరి యాదవులకు మంత్రి మండలి స్థానం కల్పించాలని ,అంజన్ కుమార్ యాదవ్ కి మంత్రి పదవి ఈయ్యాలని, యాదవులు కాంగ్రెస్ పార్టీ అధిష్టానానికి డిమాండ్ చేస్తున్నారన్నారు. అంజన్ కుమార్ యాదవ్ కి మంత్రి పదవిలో స్థానం ఇవ్వాలి లేదంటే రాబోయే సర్పంచ్, ఎంపీటీసీ, జడ్పిటిసి, వార్డ్ మెంబర్, కౌన్సిలర్, కార్పొరేటర్ స్థానాల్లో కాంగ్రెస్ పార్టీని ఓడిస్తాం భేరి హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో బీసీ ఫెడరేషన్ రాష్ట్ర అధ్యక్షులు ఆర్కే సాయన్న ముదిరాజ్, పాములేటి యాదవ్, మధు యాదవ్, శ్రీనివాస్ యాదవ్, కృష్ణ యాదవ్, మరముని శ్రీనివాస్ యాదవ్, అశోక్ యాదవ్, మరియు యాదవ సంఘం నాయకులు ప్రభుత్వానికి డిమాండ్ చేశారు. యాదవులు తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా తరలివచ్చి దీక్షను విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. యాదవ్ సంఘం నాయకులు బీసీ సంఘం నాయకులు పాల్గొన్నారు.

# విక్టరీ వెంకటేష్, డైరెక్టర్ అనిల్ రావిపూడి అతిథులుగా 'సంక్రాంతి సంబరాలకి వస్తున్నాం

● రేపు 3 గంటలకు మన కాకినాడలో!




**కాకినాడ, డిసెంబర్ 26 (వార్తాప్రభ) :** నిరంతరం వినోద కార్యక్రమాలతో ప్రేక్షకులను అలరిస్తున్న జీ తెలుగు రెండు రాష్ట్రాల్లోని ముఖ్యపట్టణాల్లో ప్రత్యేక కార్యక్రమాలు నిర్వహిస్తూ బుల్లితెర అభిమానులను పలకరిస్తోంది. ఈ ఏడాది వరుస ఈవెంట్లతో అలరించిన జీ తెలుగు 2025 సంవత్సరానికి ఘనంగా స్వాగతం పలికేందుకు సిద్ధమైంది. తెలుగువారి పెద్ద పండగైన సంక్రాంతిని మరింత సంబరంగా జరుపుకునేందుకు మన కాకినాడకు వచ్చేస్తోంది. హీరో విక్టరీ వెంకటేష్, సక్సెస్ఫుల్ డైరెక్టర్ అనిల్ రావిపూడి, ఐశ్వర్య రాజేష్, మీనాక్షి చౌదరి ముఖ్యఅతిథులుగా సంక్రాంతి స్పెషల్ ఈవెంట్ 'సంక్రాంతి సంబరాలకు వస్తున్నాం' అంటూ కాకినాడలో సంక్రాంతి సంబరాలు చేయనుంది జీ తెలుగు. 'సంక్రాంతికి వస్తున్నాం' మూవీ టీమ్ సందడి చేయనున్న జీ తెలుగు ప్రత్యేక కార్యక్రమం 'సంక్రాంతి సంబరాలకి వస్తున్నాం' శనివారం 3 గంటలకు మన కాకినాడలో! కాకినాడలోని పిఠాపురం రాజా ప్రభుత్వ కళాశాల (Government college) గ్రౌండ్ వేదికగా జీ తెలుగు సంక్రాంతి ప్రత్యేక కార్యక్రమాన్ని నిర్వహించనుంది. బుల్లితెర అభిమానుల సందడితో కోలాహలంగా జరగనున్న ఈ కార్యక్రమానికి యాంకర్ రవి వ్యాఖ్యాతగా వ్యవహరించనుండగా జీ తెలుగు సీరియల్స్ నటీనటులు సందడి చేయనున్నారు. ఈ ఆత్మీయ సమ్మేళనంలో 'సంక్రాంతికి వస్తున్నాం' మూవీ టీమ్ కూడా పాల్గొని అభిమానులను అలరించనుంది. హీరో విక్టరీ వెంకటేష్, డైరెక్టర్ అనిల్ రావిపూడి, ఐశ్వర్య రాజేష్, మీనాక్షి చౌదరితోపాటు సీనియర్ నటులు రాజేంద్ర ప్రసాద్, ఆమని, శ్రీలక్ష్మి ఈ కార్యక్రమంలో పాల్గొననున్నారు. బుల్లితెరపై నటనతో అలరిస్తున్న జీ తెలుగు తారలు తమ అభిమానులతో కలిసి సంక్రాంతి జరుపుకునేందుకు మన కాకినాడ వచ్చేస్తున్నారు. మరి మీరూ జీ తెలుగు సంక్రాంతి సంబరాల్లో పాల్గొని మీ అభిమాన తారలను నేరుగా పలకరించే అవకాశం పొందండి.

# ప్లెక్సీ బ్యానర్లు ముద్రించుటకు అనుమతి తప్పనిసరి: కమిషనర్ రమణబాబు



**నందిగామ,డిసెంబర్ 26 (వార్తాప్రభ) :** జనవరి మూడో తేదీ నుండి నుండి పురపాలక సంఘం పరిధిలో ప్లెక్సీలు, మరియు బ్యానర్లు ఏర్పాటు చేయుటకు అనుమతి తప్పనిసరి అని కమిషనర్ ఈవి రమణ బాబు తెలిపారు. గురువారం మునిసిపల్ కార్యాలయం నుండి వెలువడిన ప్రకటనలో పట్టణ పరిధిలో ఎటువంటి బ్యానర్లు ఏర్పాటు చేయాలనుకున్న మునిసిపల్ కార్యాలయం వారి అనుమతి తప్పనిసరిగా తీసుకోవాలని అన్ని రాజకీయ పార్టీలకు ప్రజలకు పత్రిక ముఖంగా కమిషనర్ తెలియజేశారు."స్వచ్ఛ నందిగామ" కార్యక్రమములో భాగముగా ది.3.1.2025వ తేదీ నుండి నందిగామ పట్టణములో రాష్ట్ర ప్రభుత్వ సంక్షేమ పెథకములు,అభివృద్ధి కార్యక్రమముల వివరములు మరియు ఉపయోగకరమైనటువంటి సమాచారముల ప్లెక్సీలు తప్ప మిగిలిన వాటి అన్నింటికీ పురపాలక సంఘ వారి అనుమతులు తీసుకొన్న తరువాత ఏర్పాటు చేయాలని కమిషనర్ విజ్ఞప్తి ప్రజలకు చేశారు. ప్రస్తుతము పట్టణములో ఉన్నటువంటి బ్యానర్లు ది.2.1.2025వ తేదీ లోపు స్వచ్ఛందముగా తొలగించుకొనవలసినదిగా విజ్ఞప్తి చేస్తున్నాము. లేనియెడల ది.3.1.2025వ తేదీ ఉదయము నుండి పురపాలక సిబ్బందిచే అనుమతి లేని ప్లెక్సీలు మరియు బ్యానర్లు అన్నింటినీ తొలగించబడును.కావున "స్వచ్ఛ నందిగామ" కార్యక్రమములో భాగముగా ప్రజలందరూ ఈ కార్యక్రమమునకు సహకరించవలసినదిగా పురపాలక సంఘం తరపున విజ్ఞప్తి చేస్తున్నట్లు తెలిపారు.

# దీన్ దయాల్ స్పర్ష యోజనలో శ్రీవాగ్దేవి విద్యార్థిని ప్రతిభ



**అమలాపురం,డిసెంబర్ 26 (వార్తాప్రభ) :** పోస్టల్ డిపార్ట్మెంట్ వాళ్ళు స్టాంపు కలెక్షన్ పోస్టల్ దినచర్యలపై విద్యార్థులకు అవగాహన కల్పించుట కొరకు ప్రతి సంవత్సరం నిర్వహించే దీనదయాళ్(ఉపాధ్యాయ) స్కాలర్షిప్ టెస్టులో శ్రీవాగ్దేవి ఇంగ్లీష్ మీడియం స్కూల్లో 9వ తరగతి చదువుతున్న సిహెచ్. శ్రీవల్లీ శరణ్య పాఠశాలస్థాయిలో ప్రథమ స్థానంలో నిలిచి, రాష్ట్రస్థాయిలో అత్యుత్తమ ప్రతిభ కనబర్చి స్కాలర్షిప్ కు ఎంపికైంది. ఈసందర్భంగా డి.ఇ.ఓ మహ్మద్ సలీమ్ భాషా శ్రీవల్లి శరణ్యను, శ్రీ వాగ్దేవి స్కూల్ యాజమాన్యాన్ని అభినందించారు. ఈ సందర్భంగా డి.ఇ.ఓ మహ్మద్ సలీమ్ భాషా మాట్లాడుతూ విద్యార్థి దశ నుండే పోటీతత్వం, వర్తమాన విషయ పరిజ్ఞానం అలవర్చుకోవడం ద్వారా బలమైన భవిష్యత్తు నిర్మించుకోవచ్చునని, ఒత్తిడిని జయిస్తూ అవగాహనతో కూడిన ప్రణాళికను అనుసరించడం ద్వారా, అద్భుత ప్రతిభను కనబర్చవచ్చునని, తద్వారా మన ఆత్మవిశ్వాసాన్ని మరింతగా ప్రకాశింపజేసే పురస్కారాల్ని, బహుమతుల్ని అందుకోవడం తథ్యమని అన్నారు.ఈ సందర్భంగా డైరెక్టర్ పరసా భరత్ మాట్లాడుతూ రాష్ట్రస్థాయిలో శ్రీవాగ్దేవి స్కూల్ విద్యార్థి అద్భుత ప్రతిభను కనబర్చి స్కాలర్షిప్ కు ఎంపికకావడం ఎంతో హర్షణీయమైన పరిణామమని, విద్యార్థిలో అభ్యసనా పటిమను పెంచడంతో పాటు, విషయ పరిజ్ఞానాన్ని పెంపొందించడాన్కి వనరుల్ని సమకూర్చి, సరైన వేదిక ఏర్పాటు చేయడంలో శ్రీవాగ్దేవి స్కూల్ ఎప్పుడూ ముందుంటుందని మరొకసారి రుజువైందని అన్నారు.ఈ సందర్భంగా స్కాలర్షిప్ సాధించిన విద్యార్థిని సి.హెచ్. శ్రీవల్లీ శరణ్య మాట్లాడుతూ ఈ విజయాన్ని సాధించ డానికి ఎంతో తోడ్పాటునందిచిన పాఠశాల యాజమాన్యానికి, సహకరించిన ఉపాధ్యాయులకు, ప్రాజెక్టు వర్కు చేయడం వారి బాధ్యతగా భావించి తనను ముందుకు నడిపించిన పోస్టల్ శాఖ వారికి,అభినందించిన డి.ఇ.ఓ కి తన హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపింది. ఈ అభినందన సభలో డైరెక్టర్ పరసా భరత్, ప్రిన్సిపాల్ డా.శ్రేష్టి శ్రీరామచంద్రమూర్తి, ప్రధానోపాధ్యాయుడు పిచ్చిక సుబ్రహ్మణ్యం, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.చక్కటి విజయాన్ని సాధించిన శరణ్యను తోటి విద్యార్థులు అభినందిచారు.

# వంగవీటి రంగాకు ఘన నివాళి



**పెడన,డిసెంబర్ 26 (వార్తాప్రభ) :** దివంగత నేత పేదల పెన్నిధి వంగవీటి మోహ నరంగా వర్ధంతి సందర్భంగా నియోజక వర్గంలోని పలు ప్రాంతాలలో గురువారం నాడు ఘన నివాళులు అర్పించారు. రాజకీయ పార్టీలకు అతీతంగా నాయకులు కార్యకర్తలు రంగా విగ్రహాలకు పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. పెడన మండలం చేవేంద్ర గ్రామంలో నీటి సంఘం అధ్యక్షుడు చెన్నం శెట్టి సోంబాబు( చంటి )తోపాటు కూటమి నాయకులు వైసీపీ నాయ కులు కూడా పూలమాలలు వేసి నివాళులు అర్పించారు, ఈ కార్యక్రమంలో నల్లమోతు శివ అంకెం పైడేశ్వరరావు కూనపరెడ్డి జగన్మోహనరావు కూనపరెడ్డి రాఘవయ్యతదితరులు పాల్గొన్నారు. అలాగే చేవెంద్రపాలెం లో కూడా కూనప రెడ్డి వెంకటేశ్వరరావు కోటప్రోలు సుబ్బారావు కూనపరెడ్డి అనిల్ నల్లారి సాయి తేజ తదితరులు రంగా విగ్రహానికి నివాళులర్పించారు.

# అప్పన వీడు హైస్కూల్లో 1,06,000 విరాళంతో నిర్మించిన కల్వర్టర్ ప్రారంభం



**హనుమాన్ జంక్షన్, .డిసెంబర్ 26 (వార్తాప్రభ) :** మువ్వ రమేష్ రంగ లక్ష్మీ దంపతుల విరాళముతో నిర్మించిన కల్వర్టరు మరియు హైవేపై ఏర్పాటు చేసే నిదానముగా వెళ్ళుము అని బోర్డులు ఈరోజు దాత రమేష్ చేతుల మీదగా ప్రారంభించారు. రమేష్ భవిష్యత్తులో పాఠశాలకు అవసరమయ్యే అన్ని భౌతిక వనరులను ఏర్పాటు చేస్తానని విద్యాపరంగా పాఠశాలను నెంబర్ వన్ స్థానంలో ఉంచమని ప్రధానోపాధ్యాయునికి తెలియజేశారు. ఆయన దాతృత్వానికి పాఠశాల అభివృద్ధి కమిటీ చైర్మన్ మారుబోయిన కోటేశ్వరరావు, ప్రధానోపాధ్యాయిని పుష్పవతి పేరెంట్స్ కమిటీ అధ్యక్షులు లక్ష్మి ధన్యవాదాలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో విద్యార్థినీ విద్యార్థులు, ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

# మండల మహా పడి పూజోత్సవాలు ప్రారంభం



**కోడూరు,డిసెంబర్ 26 (వార్తాప్రభ) :** కోడూరు శ్రీఅయ్యప్పస్వామి దేవాలయ 20 వ వార్షిక మండల మహాపడి పూజోత్సవాల ప్రారంభం అయ్యాయి. బుధ వారం మహా పడిపూజ ఉత్సవాలలో భాగంగా గణపతి పూజ, అఖండ కలశ స్థాపన మండపారాధన, ధ్వజారోహణ కార్యక్రమాలు నిర్వహించారు. గురు వారం ఉదయం ఉత్సవమూర్తులకు అభిషేకములు గణపతి షణ్ముఖ అయ్యప్ప మొదలగు దేవతలకు హోమములు కార్యక్రమంలో యువజన వికాస సమితి అధ్యక్షులు మండలి వెంకట్రామ్ - సాయి సుప్రియ దంపతులు, శీలం అశ్విన్ కుమార్ - కృష్ణప్రభ దంపతులు పాల్గొన్నారు. సాయంత్రం మాలికాపురతమ్మ అమ్మవారికి మహిళా మాతలచే సామూహిక కుంకుమార్చన నిర్వహించనున్నట్లు ఆలయ వ్యవస్థాపక ధర్మకర్త బడే భావన్నారాయణ తెలిపారు. 27 ఉదయం అయ్యప్ప స్వామి మూలవిరాట్కు నవవిధభిషేకములు, కేరళ తరహాలో భక్తుల సహకారంతో అయ్యప్ప ఉత్సవ విగ్రహానికి లక్ష రూపాయి నాణేలతో అభిషేకం. రాత్రికి మండల మహా పడిపూజ మహోత్సవం వైభవంగా నిర్వహిస్తున్నట్లు భావన్నారాయణ చెప్పారు. 28న గజవాహనంపై స్వామివారి గ్రామోత్సవం నిర్వహించి పడిపూజోత్సవాలను ముగించనున్నట్లు పేర్కొన్నారు.

# వంగవీటి మోహన రంగా కు ఘన నివాళి..

**వీరులపాడుడిసెంబర్ 26 (వార్తాప్రభ) :** బెజవాడ తూర్పు మాజీ శాసన సభ్యులు వంగవీటి మోహన రంగా వర్ధంతి సందర్భంగా జుజ్జూరు గ్రామంలో భారీ అన్నదాన కార్యక్రమం నిర్వహించారు... ఈ కార్యక్రమంలో జనసేన పార్టీ మండల యువ నాయకులు పసుపులేటి వరకుమార్, గోపీసెట్టి కోటయ్య,డిసి ఛైర్మన్ కాపా రాంబాబు, జగన్నాథపురం నీటి సంఘం అధ్యక్షులు పూల శ్రీనివాసరావు, కొమ్మూరి శేషు, పూల పుల్లారావు తదితరులు పాల్గొన్నారు.

# అప్రమత్తతోనే విద్యుత్తు ప్రమాదాల నివారణ

**నిత్య జీవితంలో విద్యుత్తు ఎంతో అవసరం.వర్షాలు కురుస్తుండడంతో అప్రమత్తంగా లేకపోతే ప్రమాదాల బారిన పడాల్సిందేనని విద్యుత్ శాఖ అధికారులు హెచ్చరిస్తున్నారు.విద్యుత్ తో ఎన్ని ప్రయోజనాలున్నాయో, జాగ్రత్తలు తీసుకోకపోతే అన్ని ప్రమాదాలు పొంచి ఉన్నాయని చెబుతున్నారు.కరెంట్ బారిన జరగకుండా తీసుకోవాల్సిన జాగ్రత్తలపై విద్యుత్ శాఖ అధికారులు,సిబ్బంది గ్రామాలలో విద్యుత్ వినియోగదారుల కు అవగాహన కల్పిస్తున్నారు.**



**జి.కొండూరు,డిసెంబర్ 26 (వార్తాప్రభ) :** విద్యుత్తు ప్రమాదాలను నియంత్రించేందుకు ఆంధ్రప్రదేశ్ దక్షిణ ప్రాంత విద్యుత్తు పంపిణీ సంస్థ(ఏపిసీపి డీసీఎల్) నడుం బిగించింది.సంస్థలో పని చేస్తున్న క్షేత్ర స్థాయి సిబ్బంది కలిసి విద్యుత్ వినియోగదారులు పాటించా ల్సిన జాగ్రత్తలపై విస్తృత స్థాయిలో ప్రచారం చేస్తున్నారు.అలాగే ప్రజలకు అవగాహన కల్పిస్తున్నారు. సబ్ స్టేషన్ల వారీగా అవగా హన సదస్సు లు నిర్వహించి ప్రజలు, రైతుల్లో చైతన్యం పెంచేం దుకు చర్యలు చేపడుతున్నారు.ముఖ్యంగా వర్షం కురుస్తున్నప్పుడు విద్యుత్ స్తంభాలు, స్టే వైర్లు తాకొద్దని,తడిచేతులతో, తడి కాళ్లతో ఉన్నప్పుడు స్విచ్లు ఆన్ ఆఫ్ చేయకూడని,ఇళ్ల నిర్మాణాలు జరుగు తున్నప్పుడు తక్కువ ఎత్తులో విద్యుత్ లైన్లు, స్తంభాలున్నచో విద్యుత్ శాఖ సిబ్బందికి తెలియజేసి నిబంధనల ప్రకారం దూరం పాటించాలని, అలాగే పొలాల్లో, ఇతర ఏ ప్రదేశంలోనైనా విద్యుత్ ప్రసారం జరిగే తీగలు తెగి పడి ఉంటే వెంటనే విద్యుత్ సిబ్బంది, 1912కు గానీ తెలియజేయాలన్నారు. గ్రామాలలో కొంతమంది విద్యుత్తును కొక్కెముల ద్వారా తీసుకుంటే అవి తెగి ప్రమాదాలు జరిగేఅవకాశం ఉంటుందనీ స్తంభం నుంచి మాత్రమే కనెక్షన్ తీసుకోవాలని సూచిస్తున్నారు.ఇళ్లలో అంతర్గత వైరింగ్ కు ఉపయోగించే విద్యుత్తు వైర్లు, స్విచ్లు, హోల్డర్లు, ఇతర పరికరాలు ఐఎస్ఐ మార్కు కలిగినవే ఉండాలనీ, ఇంట్లో స్విచ్ బోర్డులను తగినంత ఎత్తులో అమర్చుకుని మోటార్ల స్విచ్లు(స్టార్టర్) ఆన్, ఆఫ్ చేసేటపుడు విధిగా కాళ్లకు, చేతులకు రబ్బరు తొడుగు ధరించాలన్నారు. తేమ లేకుండా చూసుకోవాలనీ, ప్రతి ఇంటా విద్యుత్ సర్వీసుకు, పొలాల వద్ద అమర్చే స్టార్టర్లకు ఎర్తింగ్ తప్పనిసరిగా చేయించుకోవాలనీ, పొలాల చుట్టూ వేసే కంచె కు విద్యుత్ కనెక్షన్ ఇవ్వకూడని, చేప-రొయ్యల చెరువు చుట్టూ వైర్లను నేలపైన తీసుకెళ్లకూడని,జంతువుల వేటకై వాడే ఉచ్చులకు విద్యుత్ కనెక్షన్ ఇవ్వకూడని,రైతులు పొలాల్లో ట్రాన్స్ ఫార్మర్ ఫ్యూజ్ ను సొంతంగా వేసుకోకూడదని,విద్యుత్ తీగలకు దగ్గరగా ఉన్న చెట్ల కొమ్మలను కొట్టవద్దని,గడ్డి, ఊక రవాణా వాహనాలు నడిపేటప్పుడు విద్యుత్ తీగల పట్ల అప్రమత్తంగా ఉండాలని,ఇళ్ల పైన ఆడుకునే పిల్లలు విద్యుత్ తీగల పట్ల అప్రమత్తంగా ఉండాలని,హీటర్ వాడేటప్పుడు స్విచ్ ఆఫ్ చేయకుండా నీటిని తాకరాదని,విద్యుత్ షాక్ కు గురి అయిన వ్యక్తి ని నేరుగా తాకరాదని, విద్యుత్ తీగలకు దగ్గర లో బట్టలు ఆరవేయకూడదని వంటి సూచనలు పాటిస్తే విద్యుత్ ప్రమాదాలు నివారించు కోవచ్చని విద్యుత్ వినియోగదారులకు అవగాహన కల్పిస్తున్నారు.

# పర్యాటక అభివృద్ధిలో కీలక భాగస్వాములు కావాలి

● ప్రత్యేక ప్యాకేజీ రూపకల్పనకు కృషి చేస్తున్నాం

● హొటళ్ల యాజమానులతో కలెక్టర్ డా. జి.లక్ష్మీశ



విజయవాడ, డిసెంబర్ 26 (వార్తాప్రభ) : ఎన్టీఆర్ జిల్లాను పర్యాటకంగా మరింత అభివృద్ధి చేసే బృహత్తర కార్యక్రమంలో హొటళ్ల యాజమానులు కీలక భాగస్వాములు కావాలని జిల్లా కలెక్టర్ డా. జి.లక్ష్మీశ కోరారు. గురువారం కలెక్టరేట్‌లో కలెక్టర్ లక్ష్మీశ.. నగరంలోని వివిధ హొటళ్ల యజమానులతో సమావేశమయ్యారు. జిల్లాకు పెద్దఎత్తున పర్యాటకులను ఆకర్షించేలా పర్యాటక కేంద్రాలను అభివృద్ధి చేసి జిల్లాను పర్యాటక హబ్ గా తీర్చిదిద్దడానికి చర్యలు తీసుకుంటున్నామని.. ప్రత్యేక పర్యాటక ప్యాకేజీని అమలు చేసేలా ఆలోచన చేస్తున్నామని అన్నారు. జిల్లాలో కనక దుర్గమ్మ దేవాలయంతో పాటు భవానీ ద్వీపం, కొండపల్లి బొమ్మల తయారీ కేంద్రం, కొండపల్లి ఖిల్లా వంటి ప్రముఖ పర్యాటక కేంద్రాలున్నాయని.. జిల్లాలోని పర్యాటక కేంద్రాలలో మౌలిక వసతులను అభివృద్ధి చేసి మరింతమంది పర్యాటకులను ఆకర్షించేలా చర్యలు తీసుకోనున్నట్లు వివరించారు. ప్రత్యేక ప్యాకేజీతో ట్రాన్స్పో, వాహన యజమానులతో పాటు ఆతిథ్య రంగ అభివృద్ధికీ అవకాశముంటుందన్నారు. పర్యాటక రంగ అభివృద్ధితో ఉపాధి అవకాశాల సృష్టి జరుగుతుందన్నారు. ప్యాకేజీ రూపకల్పనకు భాగస్వామ్య పక్షాలతో వరుసగా సమావేశాలు నిర్వహిస్తున్నామని.. అందరి అభిప్రాయాలను పరిగణనలోకి తీసుకొని సమగ్ర కార్యాచరణ ప్రణాళిక రూపొందించనున్నట్లు కలెక్టర్ డా. జి.లక్ష్మీశ వివరించారు. సమావేశంలో జిల్లా టూరిజం అధికారి ఎ.శిల్ప, ఏపీ హొటల్స్ అసోసియేషన్ ప్రతినిధి ఆర్.వి.స్వామి, వి.రాఘవేంద్ర,హొటల్ ఐలాపురం ప్రతినిధి రాజా, బిందు మాధవ్ తదితరులు పాల్గొన్నారు.

# పేదల మంచి కోసం పోరాడే నాయకుడు స్వర్గీయ రంగా : ఎమ్మెల్యే రాము

● 36వ వర్ధంతి సందర్భంగా.. రంగా విగ్రహానికి ఘన నివాళులర్పించిన ఎమ్మెల్యే రాము.. కూటమి పార్టీల నేతలు..







గుడివాడ,డిసెంబర్ 26 (వార్తాప్రభ) : బడుగు, బలహీన వర్గాలకు అండగా నిలబడి వారి హక్కుల కోసం నిరంతరం పోరాడిన పెదవర్గాల ఆదర్శ నాయకుడు రంగా అని గుడివాడ ఎమ్మెల్యే వెనిగండ్ల రాము కొనియాడారు. స్వర్గీయ వంగవీటి మోహన రంగా 36వ వర్ధంతి సందర్భంగా ఏజీకే స్కూల్ సెంటర్లోని రంగా విగ్రహానికి ఎమ్మెల్యే రాము మరియు కూటమి నాయకులు పూలమాలలతో ఘన నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా జోహార్ వీఎం రంగా అంటూ నాయకులు పెద్ద పెట్టున నినాదాలు చేశారు. మహానుభావుడైన రంగ భౌతికంగా మన మధ్య లేకపోయినా.. పేదల కోసం ఆయన చేసిన మంచి, బడుగు బలహీన వర్గాల హక్కుల కోసం చేసిన పోరాటాల ద్వారా చిరస్థాయిగా నిలిచే ఉంటారని ఎమ్మెల్యే రాము అన్నారు. పేద, బడుగు, బలహీన వర్గాల అభ్యున్నతికి ఎనలేని కృషి చేసిన రంగా, కుల మత రాజకీయాలకు అతీతమైన గొప్ప నాయకుడని కొనియాడారు. ఈ సందర్భంగా పేదల కోసం రంగా చేసిన పోరాటాలను కూటమి నాయకులు స్మరించుకున్నారు. ఏపీ వేర్ హౌసింగ్ కార్పొరేషన్ చైర్మన్ రావి వెంకటేశ్వరరావు, గుడివాడ జనసేన పార్టీ ఇంచార్జి బూరగడ్డ శ్రీకాంత్, గుడివాడ బిజెపి అధ్యక్షుడు ఎర్రపోతు అర్జున్, సీనియర్ టిడిపి నాయకులు పిన్నమనేని బాబ్జి, పంద్రాజు సాంబయ్య, చేకూరు జగన్ మోహన్ రావు, జనసేన పార్టీ అధ్యక్షుడు మజ్జి శ్రీనివాస్, నాయకులు సాయన రాజేష్, సందు పవన్, పందిళ్ళ మల్లి, పేర్ని జగన్, కొదమల గంగాధర్, పలువురు కూటమి నాయకులు పై కార్యక్రమాల్లో పాల్గొని రంగా విగ్రహానికి నివాళులర్పించిన వారిలో ఉన్నారు.

**గుడివాడ జనసేన ఆఫీసులో.. :** గురువారం పేదల బడుగు బలహీన వర్గాల ఆశజ్యోతి స్వర్గీయ కీ॥ శే॥ వంగవీటి మోహనరంగా గారి వర్ధంతి సందర్భంగా ఉదయం 10 గంటలకు జనసేన పార్టీ కార్యాలయంలో వంగవీటి మోహన రంగా గారికి గుడివాడ జనసేన ఇంఛార్జి బూరగడ్డ శ్రీకాంత్ మరియు టిడిపి నాయకులు పంద్రాజు సాంబయ్య లు పాల్గొన్నారు. మరియు ఈ కార్యక్రమంలో పట్టణ అధ్యక్షులు మజ్జి శ్రీనివాస రావు, పట్టణ ఉపాధ్యక్షులు వేమూరి త్రినాథ్, పట్టణ ప్రధాన కార్యదర్శి సాయన రాజేష్, మండల అధ్యక్షులు ఇంటూరి గజేంద్ర, మరియు జనసేన పార్టీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

**తెలుగుదేశం నాయకులు పంద్రాజు ఆధ్వర్యంలో.. :** గురువారం పేదల బడుగు బలహీన వర్గాల ఆశజ్యోతి స్వర్గీయ కీ॥ శే॥ వంగవీటి మోహన రంగా వర్ధంతి సందర్భంగా మధ్యాహ్నం 12 గంటలకు ఏజికే స్కూల్ దగ్గర రంగా గారి విగ్రహం వద్ద తెలుగుదేశం పార్టీ నాయకులు పంద్రాజు సాంబయ్య ఆధ్వర్యంలో అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో బూరగడ్డ శ్రీకాంత్ పాల్గొని ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో పట్టణ అధ్యక్షులు మజ్జి శ్రీనివాస రావు, పట్టణ ప్రధాన కార్యదర్శి సాయన రాజేష్, మండల అధ్యక్షులు ఇంటూరి గజేంద్ర, కోన కేశవ మరియు కూటమి పార్టీల నాయకులు పాల్గొన్నారు.

# రంగా ఆశయాలకు అనుగుణంగా ముందుకు - వైసిపి నాయకులు

● గుడివాడ వైఎస్ఆర్సిపి ఆధ్వర్యంలో స్వర్గీయ వంగవీటి మోహనరంగా వర్ధంతి కార్యక్రమాలు.. రంగా చిత్రపటానికి నివాళులు అర్పించిన వైఎస్ఆర్సిపి నాయకులు..



గుడివాడ,డిసెంబర్ 26 (వార్తాప్రభ) : వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో స్వర్గీయ వంగవీటి మోహన రంగా 36వ వర్ధంతి కార్యక్రమాలు స్థానిక భయ్యా వారి వీధిలోని వైసీపీ జిల్లా ఉపాధ్యక్షుడు మండలి హనుమంతరావు కార్యాలయంలో గురువారం ఉదయం జరిగాయి. ఈ సందర్భంగా మండలి హనుమంతరావు, సీనియర్ నాయకులు పాలేటి చంటి, తదితర నేతలు రంగ చిత్రపటానికి పూల మాలలతో నివాళులర్పించి జోహార్ వంగవీటి మోహనరంగా అంటూ నినాదాలు చేశారు. అనంతరం మండలి హనుమంతరావు మీడియాతో మాట్లాడుతూ రంగా మరణానికి కారణమైన వ్యక్తులు ఓట్ల కోసం నేడు ఆయన విగ్రహానికి దండలు వేస్తున్నారని మండిపడ్డారు. నేడు రంగా అభిమానులు అందరూ ఏకం కావాల్సిన అవసరం ఉందని, ఓట్ల కోసం సిగ్గులేని రాజకీయాలు చేసే వ్యక్తులకు గుణపాఠం చెప్పాలని హనుమంతరావు పిలుపునిచ్చారు. రంగా ఆశయాలకు అనుగుణంగా, వైఎస్ఆర్సిపి అధినేత జగన్మోహన్ రెడ్డి పేద బడుగు బలహీన వర్గాల సంక్షేమ ధ్యేయంగా ఎంతో కృషి చేశారని, రంగా చూపిన మార్గాలే మాకు ఆదర్శప్రాయమని పాలేటి చంటి మరియు వైఎస్ఆర్సిపి నాయకులు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు దుడ్డు చిన్నా, షేక్ సయ్యద్, మైనార్టీ సెల్ అధ్యక్షుడు అధ్యక్షుడు షేక్ బాజీ, తోట శివాజీ, కొంకితల ఆంజనేయ ప్రసాద్, చుండూరి శేఖర్, పుల్లేటికుర్తి కృష్ణ, అల్లం రామ్మోహన్ రావు, ఆటో ప్రసాద్, ఖాదర్ బేగ్, అన్నంరాజు రాజేష్, మద్దాలి సురేఖ, హరిక, రమిజా తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా వంగవీటి మోహన రంగా వర్ధంతి



కోడూరు,డిసెంబర్ 26 (వార్తాప్రభ) : విజయవాడ మాజీ శాసనసభ్యులు, దివంగత నేత స్వర్గీయ వంగవీటి మోహనరంగా 36వ వర్ధంతి బీజేపీ, జనసేన పార్టీ నేతలు కొండవీటి రామకృష్ణ, బచ్చు వెంకటేష్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. గురువారం కోడూరు ప్రధాన సెంటర్ లో గల రంగా విగ్రహా నికి పూలమాలలు వేసి ఘన నివాళులర్పించారు. ఈ సందర్భంగా ప్రజల గుం డెలో చిరస్థాయిగా వంగవీటి మోహనరంగా నిలుస్తున్నారని కొనియాడారు. అనంతరం పులిహోర ప్యాకెట్ల పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో పెద్ద సంఖ్యలో రంగా అభిమానులు పాల్గొన్నారు.

# మల్లాడి ట్రస్టుకు కలెక్టర్ అభినందనలు



కాకినాడ,డిసెంబర్ 26 (వార్తాప్రభ) : ఉపముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ సేవా స్ఫూర్తితో కలెక్టర్ ఆశయంతో ముందుకు వెళుతూ ప్రభుత్వ బాలికల పాఠశాలల్లో మల్లాడి రామారావు చారిటబుల్ ట్రస్టు తరపున మార్షల్ ఆర్ట్స్, తైక్వాండో ఉచిత శిక్షణ అందిస్తున్న సంగతి తెలిసిందే. ఈ సందర్భంగా గురువారం ట్రస్టు ప్రతినిధులు జిల్లా కలెక్టరేట్లో కలెక్టర్ షన్మోహన్ ను మర్యాదపూర్వకంగా కలుసుకున్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ ప్రభుత్వ పాఠశాలల్లో ఉచిత శిక్షణ అందచేస్తున్న ట్రస్టు నిర్వాహకులను అభినందించారు. బాలికల్లో ఆత్మస్థయిర్యాన్ని నింపడంతోపాటు వ్యక్తిగత వికాసాన్ని పెంపొందించడానికి ఇటువంటి శిక్షణ దోహదపడుతుందన్నారు. జిల్లా కలెక్టర్ ను కలిసిన వారిలో మార్షల్ ఆర్ట్స్ అధ్యక్షుడు రాయుడు శ్రీనివాసరావు, కోచ్ ప్రత్యూష, దుర్గాప్రసాద్ తదితరులున్నారు. తమ ట్రస్టు తరపున మార్షల్ ఆర్ట్స్ శిక్షణ అందించడానికి అవకాశం కల్పించిన కలెక్టరుకు మల్లాడి ట్రస్టు చైర్మన్ మల్లాడి రాజేంద్రప్రసాద్ కృతజ్ఞతలు తెలియచేశారు.

# పన్నులు సకాలంలో చెల్లించి అభివృద్ధికి తోడ్పండి

● అసిస్టెంట్ కమీషనర్ శ్రీనివాసరావు



గుడివాడ,డిసెంబర్ 26 (వార్తాప్రభ) : కమీషనరు, గుడివాడ పురపాలక సంఘము వారి ఆదేశాల మే-రకు మున్సిపల్ అసిస్టెంట్ కమీషనర్ పి. శ్రీనివాసరావు నీలామహాల్ రోడ్, ఏలూరు రోడ్, బంటుమిల్లి రోడ్, రైలుపేట, టైలరింగ్ స్ట్రీట్, గవర్నమెంట్ హాస్పటల్ రోడ్ మరియు బస్టాండ్ మొదలైన ఏరియాలలో శానిటేషన్ పనులను పరిశీలించి సిబ్బంది తగు సూచనలు ఇచ్చుట జరిగినది. మధ్యాహ్నం నీలామహాల్ రోడ్ మెయిన్ డ్రైన్ క్లీనింగ్ కొరకు గ్యాంగ్‌వర్క్స్ ఏర్పాటు చేసి సందర్శించడం జరిగినది. 35వ వార్డు సచివాలయమును తనిఖీచేయడం జరిగినది. రెవెన్యూ ఇన్స్పెక్టర్ మల్లిఖార్జునరావు గారితో కలసి 35వ వార్డుకు సంబంధించిన ఆస్థిపన్ను, నీటి పన్ను బకాయిల వసూళ్ళు గురించి క్షేత్రస్థాయిలో తనిఖీచేయడం జరిగింది. ఈ సందర్భంగా అసిస్టెంట్ కమీషనర్ శ్రీనివాసరావు మాట్లాడుతూ మీరు చెల్లించవలసిన ఆస్థిపన్నులు అండ్ వాటర్ చార్జీల బకాయిలు ఏమైన వున్నచో వెంటనే చెల్లించి పురపాలక అభివృద్ధికి సహకరించవలసినదిగా పట్టణములో గల ఆస్థిపన్నుల యజమానులను కోరడమైనది.

# మానవ సేవే మాధవ సేవ.. పుట్టి హరికుమార్



గుడివాడ,డిసెంబర్ 26 (వార్తాప్రభ) : గురువారం శ్రీకృష్ణ యాదవ సేవా సంఘం రాష్ట్రఅధ్యక్షులు పుట్టి హరి కుమార్ యాదవ్ ఆధ్వర్యంలో మెరుగు మాల శివ పార్వతి వర్ధంతి సందర్భంగా కుమారుడు మెరుగుమాల రవి సహకారంతో స్థానిక బేతవోలు లోని శాంతివృద్ధాశ్రమంలోని వృద్ధులకు అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా మాకుల సత్యం మాట్లాడుతూ సమాజంలో ఉన్న ప్రతి ఒక్కరూ పెళ్లిరోజు పుట్టినరోజులు వర్ధంతి రోజులు పురస్కరించుకొని వృద్ధాశ్రమాల వృద్ధులకు అన్నదానం చేయడం వృద్ధాశ్రమం వృద్ధులకు మనం ఉన్నాం అనే భరోసా కల్పించడం వారికి ఆహారం అందించడం మంచి కార్యక్రమాన్ని ఈ సందర్భంగా తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆర్యవైశ్య ప్రముఖులు బొగ్గరపు తిరుపతయ్య, జాజుల తాతారావు, కంతేటి హరిబాబు, మాకుల సత్యం తదితరులు పాల్గొన్నారు.

# పేదలకు అండ ఎర్రజెండా -సిపిఐ నియోజకవర్గ కార్యదర్శి గూడపాటి



గుడివాడ,డిసెంబర్ 26 (వార్తాప్రభ) : పేదలకు అండ దం డలుగా నిలిచి ప్రజా సమ స్యలపై నిరంతరం పోరాటాలు చేసేది ఎర్రజెండానేనని సిపిఐ నియోజకవర్గ కార్యదర్శి గూడపాటి ప్రకాష్‌బాబు అన్నారు. గురువా రం స్థానిక ఏలూరురోడ్డు లోని సిపిఐ కార్యాలయంలో భారతీయ కమ్యూనిస్టు పార్టీ 100వ వ్యవస్థాపక దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. తొలుత పార్టీ జెండాను అయన ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ప్రకాష్‌బాబు మాట్లాడుతూ ఎంతోమంది ప్రాణాలు అర్పించి పేదలకు అండదండలుగా నిలిచి పార్టీని బలోపేతం చేశారన్నారు. సిపిఐ ఎప్పటికప్పుడు ప్రభుత్వం అను-సరిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలను ఎండగడుతూ ప్రజల పక్షాన నిరంతరం పోరాడుతూనే ఉందన్నారు. 100 సంవత్సరాల నుండి సిపిఐ ప్రజాసమస్యల పరిష్కారానికి అలుపెరగని పోరాటం చేస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో సహాయ కార్యదర్శి చింతలూరి సత్యనారాయణ, రైతు నాయకులు గుడిపూడి బాబూరావు, సభ్యులు పి.రంగరావు, జి.శేషు, కె.వెంకన్న, డి.అర్జున్, కె.జోజి, పి.గిరి, కె.నాని తదితరులు పాల్గొన్నారు.

# తెలుగు కీర్తి ని ప్రపంచ భాషగా చాటుదాం

● తెలుగు భాషకు విశ్వవేదిక ● రేపటి నుంచి ప్రపంచ తెలుగు రచయితల మహాసభలు



జి. వి. పూర్ణచంద్



గుత్తికొండ సుబ్బారావు

విజయవాడ,డిసెంబర్ 26 (వార్తాప్రభ) : ప్రపంచ వ్యాప్తంగా ఉన్న తెలుగు సాహితీవేత్తలందరినీ ఏకతాటిపై నిలిపి, తెలుగు భాషా, సాహిత్యాభివృద్ధికి తోడ్పడేందుకు రాజధాని అమరావతి కేంద్రంగా ప్రపంచ తెలుగు రచయితల మహాసభలు డిసెంబర్ 28,29 తేదీల్లో విజయవాడ ఒన్ టౌన్లోని కెబిఎన్ కళాశాలలో జరగనున్నాయి. తెలుగు భాషా సంస్కృతులను ప్రపంచానికి చాటి చెప్పాలన్న లక్ష్యంతో కృష్ణాజిల్లా రచయితల సంఘం, ప్రపంచ తెలుగు రచయితల సంఘం, విజయవాడ కాకరపర్తి భావనారాయణ కళాశాల సంయుక్త ఆధ్వర్యంలో విజయవాడకె బి ఎన్ కళాశాలలో డిసెంబరు 28, 29 తేదీల్లో 6వ ప్రపంచ తెలుగు రచయితల మహాసభలు జరుగుతున్నాయి. ఐదు పర్యాయాలు ప్రపంచ తెలుగు రచయితల మహాసభల నిర్వహణతోపాటు జాతీయ తెలుగు రచయితల మహాసభలు, 13 జాతీయ సదస్సులు నిర్వహించి తెలుగు భాషోద్యమ స్ఫూర్తిని నింపిన కృష్ణాజిల్లా రచయితల సంఘం ఎన్నో అంతర్జాతీయస్థాయి కార్యక్రమాలను చేపట్టి, విజయవంతంగా పూర్తిచేసింది. తెలుగు భాషను అత్యాధునిక సాంతికేక పరిజ్ఞానానికి అనుసంధానం చేయటం ద్వారా కంప్యూటర్లలోనూ, సెల్ఫోన్లలో తెలుగు విశేషంగా కనిపించటానికి జరిగిన కృషిలో కృష్ణాజిల్లా రచయితల సంఘం నిర్వహించిన పాత్ర గణనీయమైంది.ఈ ప్రయోజన సాధన కోసమే 2011లో రెండో ప్రపంచ తెలుగు రచయితల మహాసభలు నిర్వహించిన సంగతి తెలిసిందే. ఈ సంఘం ప్రచురించిన పదిహేను బృహద్గ్రంధాలు ఆకర గ్రంథాలుగా ప్రసిద్ధి పొందాయి. తెలుగు భాషోద్యమ పరివ్యాప్తి కోసం, ప్రజల గుండె తలుపులు తట్టి 100 మంది రచయితలతో తెలుగు భాషా సంస్కృతుల చైతన్యయాత్ర, తెలుగే ప్రాచీనమని చాటుతూ తొలి జాతీయ సదస్సు నిర్వహణ, సుప్రీంకోర్టును ఆశ్రయించి చెన్నై హైకోర్టు కేసును కొట్టి వేయించేందుకు ప్రయత్నించటం, దాదాపు 15 బాషా సదస్సులు నిర్వహించటం ఇవన్నీ కృష్ణాజిల్లా రచయితల సంఘం నిర్వహిస్తూ వచ్చిన సాహితీ సేవా కార్యక్రమాలకు కొన్ని ఉదాహరణలు మాత్రమే. 57 ఏళ్ల క్రితం శ్రీకారం చుట్టుకుని 1983లో కృష్ణాజిల్లా రచయితల సంఘంగా రూపుదిద్దుకుని వందలాది సాహిత్య కార్యక్రమాలతో తెలుగు భాషా సంస్కృతి సాహిత్య దీప్తులను కల్గించింది.గత కొన్నేళ్లుగా వివిధ సాహితీ పక్రియల్లో కృషి చేస్తున్న పలువురు ప్రముఖులకు పురస్కారాల ను ఇస్తూ గౌరవిస్తూ వస్తోంది. ప్రతీ పురస్కారానికి రూ.10వేలు నగదు, ప్రశంసాపత్రాలతో సత్కారం అందిస్తోంది. కీర్తిశేషులు మండలి వెంకటకృష్ణారావు భాషా పురస్కారాన్ని డాక్టర్ మండలి బుద్ధప్రసాద్ నెలకొల్పగా ఆచార్య కోరాడ మహదేశశాస్త్రి, డాక్టర్ బాలాంత్రపు రజనీకాంతారావు, డాక్టర్ వి.వి. కృష్ణశాస్త్రి, డాక్టర్ పి.వి. పరబ్రహ్మశాస్త్రి, ఆచార్య పేర్ని భాస్కరరావు, గొల్లపూడి మారుతీరావు, ఆచార్య రవ్వా శ్రీహరి మొదలైన వారు అందుకున్నారు.

**విశ్వవేదికపైన తెలుగు వెలుగులు ఇలా...** తెలుగు దనాన్ని అందుకోవటానికి సాహిత్యవాడ సిద్ధమవుతోంది. అమ్మభాషలో ఉన్న కమ్మదనాన్ని అందుకుని ప్రపంచ వ్యాప్తంగా ఉన్న కవులు, రచయితలకు రాష్ట్ర రాజధాని అమరావతి కేంద్రంగా విజయ-వాడ ఆతిథ్యం ఇవ్వబోతోంది. ప్రపంచం తెలుగు రచయితల మహాసభలను ప్రగతి శీల సాహిత్య వేదికగా పేరొందిన విజయవాడలో నిర్వహించటానికి కృష్ణాజిల్లా రచయితల సంఘం చురుగ్గా ఏర్పాట్లు చేస్తోంది. ఇప్పటివరకూ నాలుగు ప్రపంచ మహాసభలను విజయవంతంగా నిర్వహించిన ఈ సంఘం ఐదో ప్రపంచ మహాసభలను వైభవంగా నిర్వహించటానికి పెద్దఎత్తున కసరత్తు చేసింది. విజయవాడలోని కాకరపర్తి భావన్నారాయణ కళాశాలలో ఈ మహాసభలు డిసెంబర్ 28 నుంచి 29వ తేదీ వరకూ నిర్వహించనున్నట్లు ఆ సంఘం ప్రతినిధులు ప్రకటించారు.

**ప్రపంచ తెలుగు మహాసభలు జరిగిందిలా....** భాషోద్యమ నిర్మాణం కోసం పడిన మొదటి అడుగు నాలుగేళ్లకు ఒకసారి నిర్వహించే మహాసభలుగా మారిపోయాయి. 2007లో 'తెలుగు భాషోద్యమ నిర్మాణం' లక్ష్యంగా తొలిసారిగా విజయవాడ కేంద్రంగా మొదటి ప్రపంచ తెలుగు రచయితల మహాసభలు జరిగాయి. 2011లో 'ఆధునిక సాంకేతిక రంగంలో తెలుగు' అనే అంశంపైనా రెండో మహాసభలు, 2015లో 'తెలుగు భాషాభివృద్ధి-యువత' అనే అంశంపైన మూడో ప్రపంచ తెలుగు రచయితల మహాసభలు జరిగాయి. దేశ, విదేశాల నుంచి ఎందరో తెలుగు ప్రముఖులు ఈ మహాసభల్లో పాల్గన్నారు. ఆ తర్వాత నుంచి నాలుగేళ్లకు ఒకసారి ఈ మహాసభలను నిర్వహించాలనే సంప్రదాయాన్ని కొనసాగిస్తున్నారు. 2017లో డిసెంబర్ 27 నుంచి 29 వరకూ నాలుగో మహాసభలను నిర్వహించారు. 2022, డిసెంబర్ లో ఐదో ప్రపంచ తెలుగు రచయితల మహాసభలు జరిగాయి,

**మాతృభాషల పరిరక్షణ సంవత్సరంగా ఈ సభలు...** ఐక్యరాజ్యసమితికి చెందిన యునెస్కో 2019వ సంవత్సరాన్ని అంతర్జాతీయ మాతృభాషల పరిరక్షణ సంవత్సరంగా ప్రకటించింది. ఈ నేపధ్యంలో మాతృభాషల పరిరక్షణ వైపు దృష్టిసారించాల్సిన తెలుగు ప్రభుత్వాలు, ప్రజల గుండె తలుపులు తట్టడం లక్ష్యంగా కృష్ణాజిల్లా రచయితల సంఘం ఈ మహాసభలు నిర్వహించటానికి ఏర్పాట్లు చేస్తోంది.

**ప్రపంచీకరణ కోరల్లో భాషలు విలవిల:** తెలుగు భాషతోపాటు తెలుగు నేలపైన అనేక మాతృభాషలు ఉన్నాయి. కోలమి, కోయ, గోండి, కువి, కుయి, యెరుకుల, సవర, పర్జి, కుపియా, లంబాడీ తదితర అనేక మాతృభాషలు ఉన్నాయి. వీరంతా తెలుగు వారిగానే జీవిస్తున్నారు. తెలుగుతోపాటు ఈ మాతృభాషలన్నీ ప్రపంచీకరణ కోరల్లో చిక్కుకుని విలవిల్లాడుతున్నాయి. మాతృభాష అనేది వ్యక్తి, ఉనికిని, సాంస్కృతిక అస్థిత్వాన్ని, వారసత్వాన్ని నిరూపిస్తుంది. మాతృభాష మానవ మనుగడకు అత్యంత ముఖ్యమైన అంశం. అది కేవలం సమాచారం, వాణిజ్య, ఆర్థిక ప్రయోజనాలు, విద్య, సామాజిక సంబంధాల కోసం మాత్రమేననే భావన ప్రబలటం బాధాకరం. కొన్ని మాతృభాషలు మాట్లాడే వ్యక్తుల సంఖ్య నానాటికీ తగ్గిపోతోంది. వీరి తర్వాత ఆ భాష పూర్తిగా తన ఉనికిని కోల్పోయే ప్రమాదాన్ని ఎదర్కొంటున్న పరిస్థితులు ఉన్నాయి. ఇప్పటికే మాతృభాషలు అనేకం అంతరించిపోయాయి. మాతృభాషలన్నింటినీ ఆధునిక సాంకేతిక పరిజ్ఞానాన్ని అనుసంధానం చేసి భాషా వేత్తలు, పండితులు, విద్యావేత్తలు, సాంకేతిక నిపుణుల సహకారంతో వాటిని పదిల పర్చే కార్యక్రమాన్ని ప్రారంభం కావాల్సిన అవసరం ఎంతైనా ఉంది.

**తెలుగుకు విశ్వఖ్యాతే లక్ష్యం:** డాక్టర్ జి.వి.పూర్ణచంద్, ప్రపంచ తెలుగు రచయితల సంఘం కార్యదర్శి తెలుగు భాష, సంస్కృతికి ప్రపంచస్థాయిలో వైభవాన్ని తీసుకురావటమే లక్ష్యంగా కృషిచేస్తున్నాం. ఈ ఏడాది డిసెంబర్ 28,29 తేదీల్లో విజయవాడలో కెబిఎన్ కళాశాలలో తెలుగు నేలపైన మాతృభాషల పరిరక్షణ. అభివృద్ధి, ఆధునీకకరణ లక్ష్యంగా ఆరో ప్రపంచ తెలుగు రచయితల మహాసభలు నిర్వహించబోతున్నాం. తెలుగు భాషా సంస్కృతులను ప్రపంచానికి చాటి చెప్పాలన్న లక్ష్యంతో కృష్ణాజిల్లా రచయితల సంఘం సహకారంతో ప్రపంచ తెలుగు రచయితల సంఘం ఆధ్వర్యంలో మహాసభలను నిర్వహిస్తున్నాం. గతంలో ఐదు ప్రపంచ మహాసభలను విజయవంతంగా నిర్వహించాం. ప్రాంతాలకు అతీతంగా ప్రపంచంలో ఎక్కడా ఉన్న ప్రతిభా పాటవాలతో రాణిస్తున్న తెలుగు భాషాభిమానులను, సాహితీ మూర్తులందరినీ ఈ సభల్లో పాల్గొనాల్సిందిగా స్వాగతం పలుకుతున్నాం..

**తెలుగు భాషాభిమానులను సమైక్యపర్చటమే లక్ష్యంగా....** గుత్తికొండ సుబ్బారావు, ప్రపంచ తెలుగు రచయితల సంఘం అధ్యక్షులు ప్రపంచ వ్యాప్తంగా ఉన్న తెలుగు రచయితలు, తెలుగు భాషాభిమానులను సమైక్య పర్చటం ద్వారా తెలుగు భాష, సంస్కృతులను, సాహిత్యాన్ని విశ్వవ్యాపితం చేయటం ప్రపంచ తెలుగు రచయితల సంఘం లక్ష్యం. తెలుగు భాష సంస్కృతుల ప్రాచీనతను నిరూపించే చారిత్రక పరిశోధనలను ప్రోత్సహించటం ద్వారా, తాజా పరిశోధనల సారాంశాన్ని తెలుగు ప్రజలకు అందించటం ద్వారా తెలుగు పట్ల జనానురక్తిని పెంపుచేసే కృషిలో భాగస్వామ్యులం అవుతున్నాం. జాతీయ తెలుగు ప్రముఖులు, వివిధ భాషల్లో జ్ఞానపీఠ పురస్కార గ్రహీతలు, ప్రసిద్ధ సాహితీ వేత్తలు, పాత్రికేయ ప్రముఖులు ఇలాం అనేక మందిని ఈ మహాసభలకు ఆహ్వానిస్తున్నాం.

**సభలు జరిగేది ఇలా...** సుప్రీంకోర్టు పూర్వ ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ నూతలపాటి వెంకట రమణ ఈ మహాసభలను ప్రారంభిస్తారు. ఆంధ్రప్రదేశ్ శాసనసభ సభాపతి చింతకాయల అయ్యన్న పాత్రుడు ముఖ్య అతిథిగానూ, ఉపసభాపతి కనుమూరు రఘురామకృష్ణంరాజు విశిష్ట అతిథిగానూ హాజరుకానున్నారు. శాసనసభ్యులు సుజనాచౌదరి ఈ మహాసభల ప్రత్యేక ప్రచురణ మార్పు వ్యాస సంకలనాన్ని ఆవిష్కరిస్తారు. మార్గదర్శి మేనేజింగ్ డైరెక్టర్ శైలజాకిరణ్ జ్యోతిప్రజ్వలన చేస్తారు. విజయవాడ లోకసభ సభ్యులు శ్రీ కేశినేని శివనాధ్ (చిన్ని), హొసూరు లోక్ సభ సభ్యులు కె గోపీనాథ్, తెలంగాణా శాసనమండలి సభ్యులు ప్రముఖ గాయకులు గోరటి వెంకన్న, ప్రముఖ కవులు కొలకలూరి ఇనాక్, కె శివారెడ్డి, సుద్దాల అశోక్ తేజ, జొన్నవిత్తుల, భువనచంద్ర, పెద్దింటి అశోక్ కుమార్, గుమ్మడి గోపాలకృష్ణ, గజల్ శ్రీనివాస్, విహారి ప్రభృతులు పాల్గొంటున్నారు. రాష్ట్రమంత్రులు కందుల దుర్గేష్, కొల్లు రవీంద్ర, కొలుసు-పార్థసారధి, సత్యప్రకాష్ యాదవ్ ప్రభృతులు అతిథులుగా విచ్చేయనున్నారు. భారత రక్షణ వ్యవహారాల శాఖ ముఖ్య సలహాదారు డా జి సతీష్ రెడ్డి విశ్రాంత ఐపియస్ లు ఎ. బి వెంకటేశ్వరరావు, వివి లక్ష్మీ నారాయణ, సజ్జా కిషోర్ బాబు అతిథులుగా సదస్సుల్లో పాల్గొంటున్నారు.

**వేదికలు కొనసాగేది ఇలా...** వివిధ సదస్సుల నిర్వహణ కోసం మొత్తం మూడు సమాంతర వేదికలను ఏర్పాటుచేశారు. మహాసభలు జరిగే ప్రాంగణానికి పొట్టి శ్రీరాములు సభాప్రాంగణంగా నామకరణం చేశారు. మొదటి వేదికను శ్రీ రామోజీరావు పేరు పెట్టారు. ఈ వేదికపై ప్రముఖంగా ప్రారంభసభ, తెలుగు వెలుగుల సభ, శాస్త్ర సాంకేతిక సదస్సు, ప్రముఖ పత్రికా సంపాదకులు, సీనియర్ పాత్రికేయులు పాల్గనే పత్రికలు ప్రచురణలు ప్రసార రంగాల సదస్సు, మహిళా సదస్సు, సాంస్కృతిక రంగసదస్సు, రాజకీయ ప్రతినిధుల సదస్సు, సాహితీ సంస్థలు, ఇతర రాష్ట్రాల ప్రతినిధుల సదస్సు, సమాపన సభ జరుగుతాయి. రెండవ మూడవ వేదికలలో శతజయంతులు జరగనున్న కవులు మరియు ప్రముఖ కవుల పేర్లతో వివిధ వేదికలు ఏర్పాటయ్యాయి.

**యువ రచయితలకు పెద్దపేట...** ఈ మహాసభలలో యువ రచయితలకు పెద్దపీట వేశారు.

Printer Publisher and owned by V. Sree Ram Yadav. Printed at Arunodaya Notebook Mfrs Pvt Ltd #33-5-9, Papaiah Street, Seetharampuram, Vijayawada .krishna Dist. AP. and Published from # 34-2-74, Bellapu Shobhanadri Street, Kasthuribaipeta, Vijayawada. Krishna Dt. AP Editor V. Sree Ram Yadav, RNI No. 12176/2004 E-mail: varthaprabhatelugudaily@gmail.com. Cell: 9347993188